Regd. No. H/NL 18

ఎడిషన్ 50 పైసలు

శుక్రవారం 18-8-1978

రండి! శ్రమపడండి!
రూ. 100 వస్త్రములను కొని
రూ. 15000 ఉచితబహుమతులను
పొందండి
మొదటి బహుమతి
ఆల్విన్ పుష్పక్ స్కూటరు
రెండవ బహుమతి-
టెలివిజన్
ఇంకనూ 50 వివిధబహుమతులు కలవు
పూర్ణాడిపార్టుమెంటల్ స్టోర్స్
సుబేదారుపేట - నెల్లూరు.

శాంతిరథం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 33

మీ గృహ నిర్మాణమునకు,
వర్ష్ షాపుల అవసరములకు
కావల్సిన అన్నిరకముల ఇనుప
సామాన్లకొరకు సంప్రదించండి.
రామా స్టీల్స్
ఫోన్: 2017
హోల్‌సేల్ బిల్డర్ మర్చంట్స్
సిమ్లా హోటల్ ప్రక్కన,
ట్రంకురోడ్డు - నెల్లూరు

పిసిసి అధ్యక్షుని ఎన్నిక తర్వాతనే శాఖల్లో మార్పులు!

(మా హైదరాబాదు విలేఖరి)

మొదట పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక, తర్వాత మంత్రివర్గంలో మార్పులు – ఇదీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారి ఇప్పటి ఆలోచన. మంత్రివర్గంలో మార్పులు, శాఖల పునర్విభజన చెయ్యాలని ఆయన చాలా రోజులుగా అనుకొంటున్నారుకాని, ఇప్పటిదాకా వాయిదా వేసి, పి. సి. సి. అధ్యక్షుని నిర్ణయాధికారంలో సమగ్నమయ్యారు. 'అసంతృప్తివర్గం' అనబడే కొందరు పి.సి.సి. అధ్యక్షుని విషయంలో పట్టుబడ్తున్నారు; శ్రీమతి ఇందిరాగాంధీ వద్దకు కాయకాళాలుపెట్టి చెప్పుకొంటున్నారు. ఐనా వాళ్ళ ప్రయత్నాలింతదాకా ఫలించలేదు. రాజ్యసభ, శాసనమండలి పదవుల ఎంపిక విషయంలోకూడా వారి వ్యయత్నాలు గడ్డకట్టలేదు; ముఖ్యమంత్రి ఇష్టానుసారమే అభ్యర్థులనిర్ణయం జరిగింది.

ఐతే ఇప్పుడు పి. సి. సి. అధ్యక్షుడి విషయంలో వారు గట్టిగా పట్టుబడ్తున్నారు. ముఖ్యమంత్రి మాత్రం పి. సి. సి అధ్యక్షుడు తనకు విశ్వాసపాత్రుడైన వ్యక్తి వుండాలని అంటున్నారు. వెనుకబడిన కులాలకుచెందినవాడై వుండాలని అనంతప్తి వర్గాలవారూ అంటున్నారు; ముఖ్యమంత్రి అంటున్నారు. కాబట్టి అందులో మార్పువుండదు. ఐతే అభ్యర్థి నిర్ణయం కూడా తనకేవదలాలని, తాను సూచించే అభ్యర్థినే అధ్యక్షుడుగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి అంటున్నారు.

చాలాపేర్లు వినవస్తున్నాయి. ఒక్కొక్కసారి ఒక్కొక్కపేరు గాలిలోకి వస్తూంది. ఇప్పుడు సరికొత్తగా వట్టి తులసీదాసుపేరు వినబడ్తూంది; బలంగానే వినబడ్తూంది. ముఖ్యమంత్రి తనవద్ద సుముఖుడుగా వున్నాడని వదీలకులు ఊహిస్తున్నారు. బహుశా త్వరలోనే తులసీదాసును పి.సి.సి. అధ్యక్ష సింహాసనంమీద అధిష్ఠింపజేయడం జరుగుతుందని అనుకోవచ్చు; అసంతృప్తి వర్గీయులెంత గింజుకున్నా, ఎన్ని ఫిర్యాదులు పల్కినా, కడకు పి.సి.సి. అధ్యక్షపదవికూడా ముఖ్యమంత్రి ఇష్టానుసారమే జరుగుతుందని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఆ పుణ్యకార్యం కాస్తా పూర్తయిన తర్వాత మంత్రివర్గంగూర్చి ఆలోచిస్తారు ముఖ్యమంత్రి. కొందరి మంత్రి వర్గంగూర్చి ఆలోచించి చక్కదిద్దవలసివుంది. గృహనిర్మాణ శాఖ బాగా

-కొరవడిన పేజీలో



18 తేది వాకాడులో స్వర్గీయబాలకృష్ణారెడ్డి స్మారకవస్తుప్రదర్శననుపూస్తున్న (కుడివైపునుంది) ముఖ్యమంత్రిచెన్నారెడ్డి మంత్రి జనార్దనరెడ్డి, 'యూత్‌ఫైమ్స్' హైదరాబాదు విలేఖరి, విద్యామంత్రి భవనం వెంకట్రామరెడ్డి కదితరులు. (వార్తలోవలిపేజీలో)

Dear Friends,

VISIT OUR

NEW

Graviera & Gwalior

SHOW-ROOM

For SUITING & SHIRTING

AT 416, TRUNK ROAD

TERENESHO

NELLORE.

దివ్యస్మృతి



★

మా కుమారుడు

మోహనమురళి

జననము:

తే 30 8-1960 ది:

మరణము:

తే 9 8-1978 ది.

★

తే 28-8-78 ది బుధవారం తుద్దివుజ్యాహ్నవన జగదేవిపేట గ్రామంలో మా గృహమునందు జనుపబడునని తెలుపడమైనది.

ఇట్లు,

తండ్రి: మద్దినేని ఆదిశంకర నాయుడు.

అన్నలు: అన్నయ్యచౌదరి, విజయగోపాలు.

బావ: చేకూరి దొరస్వామి నాయుడు, జగదేవిపేట.

Office of Superintending Engineer, I & PD..
Irrigation Circle, Nellore.
NOTIFICATION No. DB/D3/ 1349 GL/9-8-78

Tenders Amendment

Sub :- Flood damage repairs to Tikkavaram pumping Scheme in Gudur taluk, Nellore District Tenders-Amendment.

Ref :- This Office Tender Notice 3/78-79 communicated in No. 695-GL/24-4-'78 and subsequent amendments latest issued in No. 1259-GL/ 26-7-78.

The following amendment is issued to the tenders called for, for the above work.

1) Date of receipt of tenders 29-8-78 upto 3 p. m.
2) Period of issue of tender schedules ...21.8.78 to 23-8-78 (during office hours)
3) Last date for receipt of applications ...19-8-78 upto 5 p.m.

The other terms and conditions will remain unaltered.

N. CHEND RAJU,
Suptg. Engr. (A/c) Irrign. Circle.

ఐచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయితీ కార్యాలయము

తే 14-8-78

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా ఐచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయితీ కార్యనిర్వాహణాధికారిచేగాని, లేక వారి అనుపొందిన వారిచేగాని, యీ దిగువ నుదహరింపబడిన 1978-79 సంవత్సరమునకు కావలసిన ఎలక్ట్రిక్ లైటింగ్ సామానులు వంచాయితీ పార్కునకు వాటమొక్కలు సప్లయి చేయుటకు 29-8-78 మంగళవారము సాయంకాలము 4-00 గంటలలోగా సీల్డు టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంకాలము 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. యితర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	వివరము	చెల్లించవలసిన ధరావత్తు
1.	1978-79 సంవత్సరమునకు వంచాయితీ విద్యుద్దీపములకు కావలసిన ఎలక్ట్రిక్ లైటింగ్ స్కూ బల్బులు, ట్యూబులైట్లు సప్లయి చేయుటకు ఎలక్ట్రిక్ బల్బులు మరియు ట్యూబులైట్లు తయారుచేయు కంపెనీలనుండి లేదా వారి అధికారము పొందిన డీలర్ల నుండి గాని సీల్డ్ టెండర్లు కోరడమైనది.	రు 60-00
2.	వంచాయితీ పార్కునకు కావలసిన వివిధ రకములైన పూలమొక్కలు సప్లయిచేయుట.	రు 25-00

వి. కృష్ణయ్య
కార్యనిర్వాహణాధికారి
ఐచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయితీ

ఈ సంస్థల నిర్వహణలో నేనూ భాగస్వామికావాలి!

ఎన్నేళ్ళుగా చూస్తున్నాము-బాలకృష్ణారెడ్డిగారు లేనిసభంటూ ఉండదు వాకాడులో. అది చిన్నదైనా పెద్దదైనా, చదివినవాడు పెద్దవాడే అయినా, దాలా చిన్నవాడైనా, ఆ సభలో బాలకృష్ణారెడ్డిగారు ఉండాల్సిందే; సంస్థలనుగూర్చి చెప్పాల్సిందే. అతిథికి అంత మర్యాదచూపే వారాయన. బాలకృష్ణారెడ్డిగారు లేనిసభ వాకాడులో మొట్టమొదటిసారిగా 13 తేది జరిగింది. ఆ రోజున బాలకృష్ణారెడ్డిగారి అంత్యక్రియలు. ఆ సందర్భాననే బాలకృష్ణారెడ్డి స్మారకసంఘంవారు సంతాపసభ, స్మారకచిహ్నానికి శంకుస్థాపన చేయించవలచి ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగార్ని ఆహ్వానించారు.

చెన్నారెడ్డిగారు 13 తేది ఉదయం మద్రాసునుంచి వచ్చారు. రాగానే బాలకృష్ణారెడ్డిగారి కుటుంబ సభ్యుల్ని చూశారు, సంస్థలన్నిటినీ కలయదిరిగి చూశారు; బాలబాలికల్ని పలకరించారు; బాలకృష్ణారెడ్డిగారి సమాధిపైన పువ్వులుంచి, శ్రద్ధాంజలి సమర్పించారు.

సాయంత్రం ముఖ్యమంత్రి 'బాలకృష్ణ సేవాసదన్'కు శంకుస్థాపన చేశారు. ఆ స్మృత్యంక సదనంలో ఒక ఆడిటోరియం, గ్రంథాలయం, [illegible] మందిరం ఏర్పాటవుతాయి. బాలకృష్ణారెడ్డిగారి వస్తువులనుకూడా అందులోనే ప్రదర్శిస్తారట.

తర్వాత జరిగినసభలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు శ్రీ భవనం వెంకట్రామరెడ్డి, శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు శ్రీ సి. దాస్, కోస్తా ప్రాంత అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ వి. వేదాంతరావు, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నీలం దార్లెస్, పరోపకార నాయకుడు శ్రీ ప్రభాకరరెడ్డి, మాజీ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

వాకాడు సంతాప సభలో ముఖ్యమంత్రి

మొదట శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి స్వాగతిస్తూ, 'బాలకృష్ణ సేవాసదన్'కు ప్రభుత్వ సహాయం అర్థించాడు. తర్వాత శ్రీ జనార్దనరెడ్డి ఈసంస్థలనుగూర్చి వాటి వృద్ధి పూర్వోత్తరాలనుగూర్చి మాట్లాడారు; బాలకృష్ణారెడ్డిగారు నలభయ్యేళ్ళక్రితం - హరిజనులను అంటరానివారుగానే కాదు, కంటకనరాని వారుగాకూడా భావిస్తుండిన రోజుల్లో-వారికోసం ఈ విద్యాజ్యోతి వెలిగించి, దాన్ని తనరక్తాన్ని చమురుగాపోసి కాపాడిన సంఘటనలను వివరించారు. ఇక సంస్థల భవిష్యత్తు విద్యార్థుల, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని; ఒక నాటి విద్యార్థి, ఈనాటి శాసనసభ్యుడు శ్రీ పట్టా ప్రకాశరావు మాటిచ్చే ప్రతి విద్యార్థీ సంస్థల భారాన్ని వహించడానికి సిద్ధంకావాలని అన్నారు.

సాంఘికసంక్షేమమంత్రి శ్రీ పద్మనాభరాజు జులై 29 తేది జ్యోతి ఉత్సవానికి తాను వచ్చినపుడు బాలకృష్ణారెడ్డిగారు సంస్థలనుగూర్చి ఆవేదనతోచెప్పినమాటలు తనను కదిలించాయని అంటూ, సాంఘిక సంక్షేమహాస్టళ్లవార్డెన్లు వగైరాలకు ఈ సంస్థల్లో శిక్షణఇప్పించాలనుకొన్నామని; అందుకు బాలకృష్ణారెడ్డిగారుకూడా అంగీకరించారని; మూడువేలమంది బాలబాలికలున్న ఈ సంస్థలకు ప్రభుత్వం సహాయం చెయ్యడం అసాధ్యంకాదని; దేవ్తే బాలకృష్ణారెడ్డిగారికోర్కె నెరవేర్చినట్టవుతుందని అన్నారు.

విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ఈ సంస్థల్ని 'శాంతినికేతన్'లా పోల్చారు; వీటిని జాతీయస్థాయికి పెంచాలన్నారు. శ్రీమతి ఇందిరాగాంధిని తీసుకొచ్చి తన సంస్థలు చూపాలని బాలకృష్ణారెడ్డిగారు అనుకుంటుండేవారని, ఆయన కోరిక ఇప్పుడైనాతీర్చాలని శ్రీ మండలి వెంకటకృష్ణారావు అన్నారు. ఇప్పుడు ప్రభుత్వ సహాయంతో హాస్టళ్ళనడపడం కష్టమేమీ కాదుగాని, ఇరవయ్యేళ్ళక్రితం ఏసహాయం లేకుండా ఒక్కచేత్తో ఈ సంస్థలను నడిపిన బాలకృష్ణారెడ్డి వారిజనులకు ఆరాధ్య

-కారవ 6 వ పేజీలో

వెంకటగిరి అగ్నిప్రమాదం- ఉదయగిరి గాలిదుమారం

సముద్రంలో ఎక్కడో వాయుగుండం ఏర్పడిందట; దాని ప్రభావం 14 తేది జిల్లాఅంతా ఉండింది. పల్లెలనుంది సమగ్రంగా సమాచారం అందలేదుగాని, దాదాపు అన్ని ప్రాంతాలలోనూ విపరీతమైన గాలిదుమారంలేది పూరిళ్ళను కిన్రాకు చేసినట్టుంది. ఉదయగిరిలో పేదల పూరిపాకలన్నీ గాలికి కొట్టుకపోయాయని, ముఖ్యంగా మాజీనవాడలో ఎక్కువనష్టం సంభవించిందిని; చాలామంది పేదసాదలు నిలవనీడలేకుండా ఉన్నారని సర్పంచ్ శ్రీ ఎస్. ఆర్. అబ్దుల్‌ఖాదర్ తెలియజేస్తున్నాడు.

వెంకటగిరిలోకూడా అంతటి ప్రమాదం జరగడమేకాక, మార్గగుంటలో అగ్నిప్రమాదంకూడా సంభవించింది. గాలిదుమారంవల్ల నిష్పూర్వక ఎగిరిపడిందో ఏమో, ఆ ఊళ్ళో 66 ఇళ్ళు అగ్నికి ఆహుతైపోయాయి. నష్టం దాదాపు 3 లక్షల రూపాయలుంటుందని అంచనా. ఆ ఊళ్ళో నేతమగ్గాలుకూడా వున్నాయి; దాదాపు 90 కుటుంబాలకా జీవనాధారం అదే. అగ్నిప్రమాదంలో 159 నేతమగ్గాలు, 80 వుట్ల ధాన్యం, 10 వేల రూపాయల నగదు దగ్ధమైపోయాయి.

శివరాత్రి మస్తాన్ అనే చేనేత కారుడు ఇంట్లో ఇనుప పెట్టెలో వుంచిన 5 వేల రూపాయలు తెచ్చుకోడానికి మంటల్లోదూకి ఒళ్ళంతా కాల్చుకొని హాస్పిటల్ పాలయ్యాడు.

ఆదేరోజున వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో గాలిదుమారానికి దాదాపు 10 వేల అరటిచెట్లు ఎగిరిపోయాయట.

ప్రభుత్వం అటు అగ్నిబాధితులను, ఇటు గాలిబాధితులను ఆదుకోవాలి. ముఖ్యంగా మార్గగుంట గ్రామస్థులకు ఇళ్ళకు సాయంచేయడమేకాక, చేనేత మగ్గాలుకూడా ఉచితంగా ఇవ్వాలి. లేకపోతే పాపం, ఆ చేనేతకారులు కోలుకోలేరు. గాలిదుమారానికి ఇళ్ళుకోల్పోయిన వారికికూడా ప్రభుత్వం తక్షణం సహాయం చెయ్యాలి. ఆ సహాయం మధ్యలో గుంటకాయస్వాహా కాకుండా నేరుగా బాధితులకు అందేట్టుచూడాలి.

జిల్లావార్తలు

గూడూరు నకిలీ నక్సలైటు

గూడూరు కాలూకా తిప్పవరప్పాడు రైతు శ్రీ వల్లు నరసారెడ్డిని బెదిరించి, దాదాపు రు 8000 కాజేయాలని ప్రయత్నించిన ఒక నకిలీ నక్సలైటు ఆశలు ఫలించకపోగా, పోలీసువలలో చిక్కాడు.

కడపజిల్లా రాజంపేట 'నక్సలైటు యూనియన్' ఏజంటుట, కుమారరాజా అనేపేరుతో నరసారెడ్డికి 4 తేది ఒకకాబు వచ్చిందట. ఆ కాబులో నరసారెడ్డిని 7 తేది రాత్రి 10 గంటలకు, సైదాపురం తూమువద్దకు 8 వేలు తీసుకురమ్మనడమేగాక, ఆ విషయాన్ని పోలీసులకు తెలియజేస్తే, కుటుంబసభ్యులందరినీ హతమారుస్తానని బెదిరించాడట. నరసారెడ్డి మొదట భయపడినా, వెంటనే ధైర్యం చిక్కబట్టుకుని, పోలీసులకు ఫిర్యాదు చేశాడట.

7 తేది రాత్రి కాబులో వ్రాసినప్రకారం నరసారెడ్డి డబ్బుతీసుకొని, అక్కడికి వెళ్లాడట. సరిగ్గా 10 గంటలకు తంబనుడా సదరు నక్సలైటువీరుడు సైకిల్లో అక్కడికి చేరుకొని, తనవెనుక వాలుగు వ్యాన్లు వస్తున్నాయని బెదిరించాడట; డబ్బుపంది పెట్టుకోమన్నాడట. ఇంతలో మారువేషాల్లోవున్న పోలీసులు చుట్టుముట్టి అతడ్ని అరెస్టుచేశారు. అతనివద్ద పెద్దకత్తి ఒకటి వుండిందట. ఇంతకూ ఆ 'నక్సలైటు' ఎవరా అని విచారిస్తే, తిప్పవరప్పాడుకు దిగువన ఉగ్గుమూడి వెంకటరెడ్డి అనే వాస్తు శాస్త్రజ్ఞుడని తేలిందట.

నక్సలైటు మాటలతో ఒక అతడినికి ఇద్దరైరావాళ్ళు ఇట్టా డబ్బుకోసం బెదిరించడం గిదిరించడం వాళ్ళవనికాదు.

నార్తరాజుపాళెం ప్రమాదాలు

కోవూరుకాలూకా నార్తరాజుపాళెవద్ద 9 తేది ఉదయం కేశవరెడ్డి భార్య మహాలక్ష్మమ్మ మందినీటిలోదిగో రోడ్డు దాటుతుండగా మద్రాసువైపు పోతున్నలారీ ఎం. ఎస్. హచ్ 9225 వివరితమైనవేగంతో దూసుకువచ్చి ఆమెను గుద్దేసింది; ఆమె అక్కడికక్కడే చనిపోయింది. ఇంత ఘోరాయిత్యం జరిగినా లారీ ఆగకుండా పరారయించేసిందట. వెంటనే కొందరు గ్రామస్థులు

-కారవ 8 వ పేజీలో

రాష్ట్రబడ్జెటు

డాక్టర్ చెన్నారెడ్డిగారి ప్రభుత్వం మొట్టమొదటిసారిగా శత సాంక బడ్జెటును రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే ఒక బడ్జెట్ను ప్రవేశపెట్టారు కాని, అది వాస్తవంకాదు. మునుపటి ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ను మార్పులు చేర్పులతో ప్రవేశపెట్టారు. కాబట్టి ఇప్పటి బడ్జెట్నే ఈ ప్రభుత్వపు తొలిబడ్జెటుగా చెప్పవచ్చు.

1978-79 కు సంబంధించిన ఈ బడ్జెటుకూడా యథాప్రకారం లోటుతోనే రూపొందినా, ఇందులో కొన్ని ప్రశస్త లు లేకపోలేదు. ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఆదాయం 1097 కోట్ల 88 లక్షల రూపాయలైతే, వ్యయం 1160 కోట్ల 61 లక్షలుంది. అంటే 63 కోట్ల 13 లక్షల రూపాయల లోటు చూపించారన్నమాట. అలే ఇంతలోటు చూపించినా, దాన్ని పూరించడానికి ప్రజలపైన అదనపు పన్నులు విధించకపోవడం నంతోషించదగిన విషయం. పన్ను ఆదాయాలను శ్రద్ధగా సమర్థంగా వసూలు చేయడంద్వారా, ప్రజాశీకరవ్యయంతో పాటు పొదుపు పాటించడంద్వారా, ఈలోటు భర్తీ చెయ్యాలని ప్రభుత్వం అనుకొంటున్నట్లు ఆర్థిక మంత్రి తెలియజేశారు. ఇది ఆదరణలోకి రాదగిన ఆలోచన. పన్ను చెల్లించవలసిన వారు సకాలంలో సక్రమంగా చెల్లించక పోవడంవల్ల ఆదాయం కుంటుపడడం, కడకు అది సామాన్యుడిమీద మోయ లేనిభారంకావడం తరచూ జరుగుతుంది. పన్నువసూళ్ళు పకడ్బందీగా జరిగితే ఈలోటు బడ్జెట్లూ ఉండవు; అదనపు పన్నుల అవసరమూ ఉండదు.

ఈ బడ్జెటులో మరొకవిశేషం- బలహీనవర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమివ్వడం. రాష్ట్రవార్షికప్రణాళికను 449 కోట్లనుంది 477 కోట్లా 57 లక్షలు పెంచారు. అవిధంగా పెరిగిన 28కోట్లా 57లక్షల్లో, 19 కోట్లా 10లక్షలు బలహీనవర్గాల అభ్యున్నతికి, ప్రజల ప్రాథమిక సౌకర్యాలకు కేటాయించారు. ఇకపోతే మునుపు తాత్కాలిక బడ్జెటులో బలహీనవర్గాల సంక్షేమపథకాలకు 16 కోట్లు కేటాయించివున్నారు. ఇది రెండూకలిపి మొత్తం దాదాపు 36 కోట్లు అవుతుంది. అదిగాక, ఆర్థికసంస్థలు వగైరాలనుంది వచ్చేసహాయం వేరొక 23 కోట్లుదాకా ఉంటుంది. దాంతో హేచ్చుతక్కువ 58 కోట్లరూపాయలు బలహీనవర్గాలకోసం వెచ్చించబోతున్నారన్నమాట. వెనకబడిన గిరిజనాభివృద్ధిపథకాల అదనపుకేటాయింపు, అసాధారణబలంవల్ల ఏర్పడిన ప్రభుత్వం గనుక, వారిఆశలు నెరవేర్చడానికి, వారి బడుగుప్రజల్లో వెలుగు నింపడానికి ఎంతవ్యయంచేసినా, అది వారిరుణం తీర్చుకొన్నట్లే అవుతుంది. ఈ ప్రభుత్వం మీద పేదసాదలకున్న ఆశలకు అనుగుణంగా ప్రభుత్వవిధానం రూపొందడం అభినందనీయం.

ఈ బడ్జెటును మరొకందుకుకూడా అభినందించాలి. బలహీనవర్గాలలో విద్యావంతులైన నిరుద్యోగులకు వివిధ వృత్తుల్లో శిక్షణయివ్వడానికి బడ్జెటులో కేటాయింపు జరిగింది. ఇది మంచి ఏర్పాటు. బలహీనవర్గాలకు చెందిన విద్యావంతులకు ఉద్యోగావకాశాల్లో ప్రాముఖ్యం చూపుతున్నా నిరుద్యోగసమస్య తీరడంలేదు. కాబట్టి ఆటువంటి వారిని వృత్తివిద్యలో శిక్షణచేయడం వారికేకాదు, దేశానికికూడా మంచిది.

ముదిరిపాడలు కాగుపర్చడానికి, ఆ ప్రాంతాలలో ప్రాథమికావసరాలను తీర్చడానికి బడ్జెటులో ప్రాధాన్యం యిచ్చారు. అట్లాగే మంచినీటి పథకాలను అమలుజరపడానికి బడ్జెటులో అదనంగా 8 కోట్లు కేటాయించారు; మునుపటి పెట్టుబడితో కలిపితే ఇది 7 కోట్లా 25 లక్షలవుతుంది. ఇది తక్కువ అనగా వచ్చిన వసులు. వేసవిలో మంచినీటి కోసం ప్రజలు పడ్తున్నకష్టాలు కాస్త తగ్గించి నివారించడానికి ఈ ప్రభుత్వం పూనుకోవాలి.

అట్లాగే చిన్న పరిశ్రమలు స్థాపించే వారికి సకల సదుపాయాలూ కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. చిన్న పారిశ్రామికులు ముఖ్యంగా మంచి సరుకు, మార్కెటింగు విషయాల్లో ఇబ్బందులపాలవుతున్నారు. వాళ్ళ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుంటే పరిశ్రమల స్థాపనకు చాలామంది ఔత్సాహికులు ముందుకొస్తారు.

అలే ఇల్లు అలకగానే పండుగ కాదన్నట్లు, బడ్జెటు అంకెలగారడీ చూడగానే కడుపునిండదు. ఈ అంకెలు గారిలోంది నేలమీదికి రావాలి, అన్ని అవరోధాలూ అధిగమించి చేరవలసిన వారికి చేరాలి, అటుతర్వాత సద్వినియోగం కావాలి. బలహీనవర్గాల సంక్షేమం గూర్చి చెప్పని ప్రభుత్వంలేదు. ఈ ముప్పయ్యేళ్ళుగా పాడిపాడి అరిగిపోయిన పాట అది. ప్రభుత్వాలేమో వచ్చిపోతుంటాయి కాని పథకాలు రూపొందిస్తాయి; కాని మధ్యనున్న మూరారులు దక్కనివ్వకుండా చేస్తున్నారు. అందువల్ల బడ్జెటులో ఎన్నో అభివృద్ధికర అంశాలున్నా, అవి పదిదినంతనే పోసంతోషం; తర్వాత అంతా మామూలే అయిపోతుంది. ఈ బడ్జెటు ఆ విధంగా

ప్రగతి

జరగదని; బలహీనవర్గాలసంక్షేమానికి ప్రణాళికలో చూపిన పథకాలన్ని తూచా తప్పకుండా అమలుజరగగలవని ఆశిస్తాము.


బడ్జెటులోటు పూరించడానికి అదనపు పన్ను లేవీ వేది చదంలేదన్నమాట తాత్కాలికమే. 'ప్రస్తుతానికి' విధించడం లేదన్నారు. అంటే కొంతకాలం తర్వాత విధించవచ్చుననేధ్వని అందులోవుంది. అట్లాజరిగితే అది అన్యాయమే అవుతుంది.

ఏమైనా ప్రస్తుతానికి రాష్ట్ర బడ్జెటు ఆశావహంగానే ఉంది; ప్రభుత్వం యిచ్చిన హామీలను కొంతవరకైనా తీర్చాలనే ఉద్దేశానికి రూపకల్పనగానే అనిపిస్తూంది. ★

విద్యాబిల్లు : ఆలస్యమెందుకు?

మునుపటి వెంగళరావు ప్రభుత్వం మూడు 7 లక్షల రూపాయల ఖర్చుతో సమగ్ర విద్యాబిల్లును రూపొందించింది. ఆ బిల్లుపై ప్రజాభిప్రాయం సేకరించేందుకు అప్పటి విద్యామంత్రి మండలి వెంకట్రావు అన్నితిల్లాలు తిరిగారు. చివరకు శాసనసభ, శాసనమండలి శీతాకాల సంయుక్త సమావేశానికి ఆ బిల్లును ఒప్పగించారు.

సమగ్ర విద్యాబిల్లు చట్టం అయితే, ప్రాథమిక యాజమాన్యాలలోనుంచే ఎన్నో దురంతాలనుండి ఉపాధ్యాయులను కాపాడవచ్చు. కాని కొందరు స్వార్థపరులు ఈ బిల్లు చట్టం కాకుండా కాయశత్రులా



వ్యతిరేకిస్తున్నారు. ఎందుకంటే, ఆచట్టం వల్ల ప్రాథమికోపాధ్యాయులు మేనేజ్మెంటువారు ప్రభుత్వగ్రాంటును దుర్వినియోగం చేయడానికి, ఉపాధ్యాయులపై కక్షసాధించడానికి వీలుండదు.

ఇవన్నీ తెలిసికూడా ఇప్పటి ప్రభుత్వం ఎందువల్లనో ఈ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టకుండా దాటవేస్తున్నది. ఈ వస్థితి ఇట్లాగే కొనసాగితే, లాభపడేది ప్రైవేటు యాజమాన్యాలే.

ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఈ బిల్లు ఖచ్చితమైనా, ప్రతిబంధకాలు తప్పించుకొని చట్టంగా మారుతుందని అన్ని ఉపాధ్యాయ సంఘాలు కుతూహలంగా ఎదురుచూస్తున్నాయి. కాబట్టి, ఇప్పటికైనా ప్రైవేటు విద్యాసంస్థలలో జరిగే అన్యాయాలను గుర్తించి, ఈ అసెంబ్లీ సమావేశంలోనే సమగ్రవిద్యాబిల్లును ప్రవేశపెట్టి చట్టంగా చేస్తే, రాష్ట్రంలోని ఉపాధ్యాయసంఘాలన్నీ ప్రభుత్వానికి ఋణపడివుంటాయి.

నెల్లూరు —టి. సుబ్బారెడ్డి
కార్యదర్శి,
అనుబంధ కళాశాలల అధ్యాపకసంఘం.

*

ఇంటర్ బోర్డు
అవకతవక

ఇంటర్మీడియెట్ బోర్డువారి అశ్రద్ధ అవకతవకలవల్ల విద్యార్థుల భవిష్యత్తు భగ్నమవుతూంది నేను మొన్న ఏప్రిల్లో ఇంటర్ పరీక్ష వ్రాశాను. తప్పక పాస్ కావడమేకాక, ద్వితీయశ్రేణి వస్తుందని కూడా అనుకొన్నాను. కాని నేను పరీక్ష తప్పినట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో 68 మార్కులు వచ్చినట్లు తెలియజేశారు. అంటే కనీసం పాస్ కావడానికి ఇక 12మార్కులు రావాలన్నమాట.

ఈ ఫలితం మా తల్లి దండ్రులకు వేదన కల్గించడంతోపాటు మా కాలేజి ప్రిన్సిపాల్, ఇతర లెక్చరర్లకు ఆశ్చర్యం కూడా కల్గించింది. మా ప్రిన్సిపాల్గారు, లెక్చరర్లు నా పరీక్ష విషయంలో నమ్మకం కలవారుకావడంతోక, రీ టోటలింగ్, వ్యక్తిగత వెరిఫికేషన్ కు బోర్డుకు రుసుం కట్టారు. తర్వాత నేను సెకండ్

—కొరవ 7 వ పేజీలో

కొత్త తాలూకాలు

నెల్లూరు జిల్లాలో తాలూకాల పునర్వ్యవస్థీకరణ, కొత్త తాలూకాల ఏర్పాటును గూర్చి అధికారానధికారులు పరిశీలించి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారని (ఆగస్టు 4) వ్యాసాలు. ఇది చాలాకీలకమైన విషయం గనుక, ఈ పునర్వ్యవస్థీకరణ శాస్త్రీయమైన ఏర్పాటుగనుక, ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో వుంచుకొని జాగ్రత్తగా పరిశీలించాలి.

మేము - మీరు

జిల్లాలో దిగువన్నారిగా గ్రామాలసంఖ్య తిసుకుంటే నెల్లూరులో 350, కావలిలో 316, గూడూరులో 415గ్రామాలున్నాయి. లోగడ పంచాయితీ సమితుల పునర్వ్యవస్థీకరణలో చాలా అవకతవకలు జరిగాయి.

—కొరవ 7 వ పేజీలో

శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్

నెం 7/21 గోపురంవీధి
రంగనాయకులపేట, నెల్లూరు.

40 రోజులు ఉత్తరదేశయాత్రా రైల్వే కేరేజీలు 28-8-78 శుభ ముహూర్తమున నెల్లూరునుండి బయలుదేరును.

మొదటి తరగతి 2200 రూపాయలు
రెండవ తరగతి 990 ,,

ముఖ్య గమనిక: సంపూర్ణ రామేశ్వరయాత్ర మరియు సిలోన్ యాత్ర

వివరములకు వ్రాయండి.

ఉత్తరక్రియలు



ఆర్యా, తే 13-8-78 ది. ఆదివారం సా. 7-15 నిలకు

మా తండ్రి

శ్రీ ఆర్. వి. కృష్ణమూర్తిగారు అడ్వకేట్

స్వర్గస్తులైనారు

తే 22-8-78 ది మంగళవారం దశాహస్నా
తే 25-8-78 ది శుక్రవారం సమారాధన

నెల్లూరు-రాళ్ళపల్లి రామసుబ్బయ్య వీధిలో మా స్వగృహమున జరుగును, కాన, తెలుపడమైనది.

నెల్లూరు 16-8-78

కుమారులు:
R V. జగన్నాథరావు,
R V. రామచంద్రరావు.

వైతు సోదరులకు

మావద్ద మేలురకమైన హైబ్రిడ్ పత్తి, జొన్న, రాగి, మొక్కజొన్న, పిరవ, జీగ, అవిశ మొ. బిత్తనములు-శ్రేష్ఠమైన కూరగాయల బిత్తనములు, పూలబిత్తనములు-పైర్లకాలంకు అన్నిరకములైన తెగుళ్ళ పురుగుల మందులు-స్ప్రేయర్లు, వాటి విడిభాగములు, సరసమైన ధరలకు లభించును.

స్ప్రేయర్ల రిపేర్లు మా ప్రత్యేకత

దయచేసి ఒకసారి విచ్చేయండి

తమవారు కల్పన ఎంటర్ ప్రైజెస్

12, మున్సిపాలిటీ బిల్డింగ్స్
నవాబుపేట, నెల్లూరు-1.
ఇందుకూరు బాలకృష్ణారెడ్డి
మేనేజింగ్ పార్టనర్.

Andhra Pradesh State Electricity Board

TENDER NOTICE

Separate sealed tenders in the prescribed forms are invited from the registered contractors by the undersigned for Manufacture of PSCC Poles (7.5 m. 8.0 m, and 9.1 m)] at P S C C Pole Cnntre, Nellore upto 15.00 hrs. on 12-9-78.

Copy of the the tender specifications can be had from the office of the] Superintending Engineer, Operation Circle, A. P. State Electricity Board, Nellore from 4-9-78 to 11-9-78 during the Office working hours on remittance of Rs. 10-30 per each specificacion by way of crossed Demand Draft in favour of "Chief Accountant, Expenditure Andhra Pradesh State Electricity Board, Nellore-524003." payable at State Bank of India, Nellore.

The tenders will be opened in the presence of those Tenderers who may be present at 4-00 p. m. on due date (ie) on 12-9-1978.

The cost of the Tender documents will not be refunded under any circumstances.

This department is not responsible for any kind of postal delay.

V. V. REDDY,
Suptg. Engineer
Operation, Nellore.

Tel. Phone: 398 & 718
Grams: Operation.

ANNOUNCEMENT

Shri P. RAMAMURTHY, 3/635 Stonehouse-Peta, Nellore-2 is no longer in the service of POONA PEARLS POULTRY BREEDING FARMS & HATCHERIES, HADAPSAR, POONA - 411028 and is not authorised to carry on business on our behalf. If anybody carries on business, He does it at his own cost and risk which please note.

POONA PEARLS
Poona-411 028



అథరైజ్డ్ స్టాకిస్ట్:

బి. వెంకటేశ్వర్లు అండ్ సన్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు-1
ఫోన్: 2.

స్వర్గీయ బాలకృష్ణారెడ్డి స్మారక చిహ్నంగా నెల్లూరులో ఒక పెద్ద సంస్థ!

స్వర్గీయ నేదురవల్లి బాలకృష్ణారెడ్డి సంస్మరణ సంఘం 18 తేదీ వాకాడులో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కలసుకున్నది సంఘం అధ్యక్షుడు శ్రీ ఉల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి అప్పటివరకు సంస్మరణ నిధికి 2 లక్షల 26 వేల రూపాయలు వచ్చిందని చెప్పి, స్మృతిచిహ్నంగా తాము అనుకొంటున్న విషయాలు వివరించారు. స్మారకనిధికి పదిలక్షల రూపాయలు సేకరించవలసిందిగా, వాకాడులో నిత్యం బాలకృష్ణారెడ్డి స్మరణకు వచ్చేవిధంగా ఒక ఆడిటోరియం, నెల్లూరులో ప్రభుత్వ ఆధ్వర్యాన ఆయన పేరుతో ప్రాంతీయ నేత్రవిజ్ఞానాలయం, వాకాడు హాస్టలు విద్యార్థులకు వున్నతవిద్యకై స్కాలర్‌షిప్పులు, వెంకటేశ్వర విశ్వవిద్యాలయంతో ఆయన స్మారకోపన్యాసాలు – వీటిని తాము తలపెట్టామని శ్యామసుందరరెడ్డిగారు చెప్పారు.

ముఖ్యమంత్రి నిధిమొత్తం వసూలైనాలను గూర్చి ఇంకా శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. స్మృతిచిహ్నం ఏదైనాకాని, విస్తృతప్రాతిపదికమీద నిధిని సేకరించవలసిందిగా సలహాయిచ్చారు. ప్రాంతీయ నేత్రవిజ్ఞానాలయం హైదరాబాదులో వుండగా, కర్నూలుకు ఒకటి మంజూరుచేసి దాని నిర్మాణానికి ఈ సంవత్సరం 2 లక్షలు కేటాయించామని, సర్కారు తిల్లాకుకూడా ఒకటో నేత్రవిజ్ఞానాలయం పెట్టాలనేది తన వుద్దేశ్యమని, ఎక్కడ ప్రజలు ముందుకువచ్చి ఎక్కువ నిధిని ఇస్తారో అక్కడ పెట్టాలనుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రాంతీయనేత్రవిజ్ఞానాలయాన్ని నెల్లూరులో పెట్టటానికి వీల్లేదని తాను చెప్పున్నట్టు పొరపాటుపడవద్దంటూ స్మృతిచిహ్నంగా అది నేత్రవిజ్ఞానాలయం కాని, మరొకటికాని సావధానంగా ఆలోచిస్తామని, తాను వెంటనే హామీఇవ్వలేకపోతున్నందుకు నిరుత్సాహపడవద్దని చెన్నారెడ్డిగారు స్మారకసంఘ సభ్యులను కోరారు. ప్రాంతీయ నేత్రవైద్యశాలకు కోటిరూపాయలు ఖర్చవుతుందని ఆయన చెప్పారు.

సంస్మరణనిధి– విరాళాలు

సమావేశంలో శ్రీ సి. సుబ్బారాయుడు మాట్లాడుతూ, నెల్లూరులో క్యాన్సర్ హాస్పిటల్ అవసరం ఎక్కువగా వుందని, క్యాన్సర్ హాస్పిటల్ పెట్టేట్టుంటే తాను పదివేలరూపాయలు విరాళమివ్వడమే కాకుండా, లక్షరూపాయలు సేకరించి ఇవ్వగలనని చెప్పారు.

ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు బాలకృష్ణారెడ్డి స్మృతిచిహ్నం విషయం, సంఘంతో జరిపిన చర్చలను రాత్రి బహిరంగసభలో ప్రస్తావించి, అస్పత్రివిషయం తాను వెంటనే హామీ ఇవ్వలేకపోయినందుకు బాధగావుందని, కాని తప్పక ఏదైనా చేస్తామని దృఢంగా చెప్పారు. చెన్నారెడ్డిగారి మాటంటే ప్రభుత్వ ఉత్తరువే క్రింద లెక్క. చెన్నారెడ్డిగారి మాటల ధ్వనిని బట్టి, బాలకృష్ణారెడ్డి స్మృతిచిహ్నంగా నెల్లూరులో ప్రభుత్వం ఏదో ఒక పెద్ద సంస్థను నెలకొల్పగలదనే విశ్వసించవచ్చు.

విరాళాలు

11 తేదీ ప్రకటించబడిన విరాళాలుగాక, 18 తేదీ వాకాడులో అక్కడికక్కడ జరిగిన వాగ్దానాలను ఇస్తున్నాము.

–కొరవ 9వ పేజీతో

జిల్లాలో వరిసాగు విస్తారమే ఐనా సేద్యం శాస్త్రీయంగా లేదు!

నెల్లూరు జిల్లాలో ముఖ్యమైన పంట వరి. ఈ జిల్లాలో రైతులు సంవత్సరం పొడవునా ఏదో ఒకరకం వరి పండిస్తూనే ఉంటారు. వరి పండించడానికి కావలసిన వాతావరణపరిస్థితులు ఉండడమే ఇందుకు కారణం. కొంతమంది రెండుగళ్లనుకూడా 12 నెలలు ఈ పైరుపైచూస్తుంటారు. అసలు ఏకేటా ఉధృతంగా తెల్లకంకి, కోడు, తాటాకు తెగులు 'హిస్సా' లీఫ్ కోలరు, లద్దెపురుగు, వరినల్లి, రెల్లరాల్చు పురుగు, అగ్గితెగులు, ఆకు ఎండురోగం చూస్తున్నాము. నారుమళ్ళలో కోతకు ముందు ఎలుకల బెడద వ్యతిరేదూ పరిపాటి అయింది.

కీటక తెగుళ్ళ నివారణకు రసాయనాలు ఎక్కువగా వాడాల్సివుంది. ఈ రసాయనాలు– అంటే పెస్టిసైడ్సు–ఎన్నో రకాలుగా మార్కెట్‌లో దొరకుతున్నాయి. కొన్ని పొడిరూపంలోను, కొన్ని ద్రావణం రూపంలోను, కొన్ని గుళికల రూపంలోను దొరకుతున్నాయి. వీటిలో కొన్ని వెంటనే పనిచేస్తాయి; రెండుమూడురోజులతర్వాత ప్రభావం కనబడదు. మరికొన్ని పదిపన్నెండు రోజులవరకు శక్తికలిగి వుంటాయి. గుళికలు వాడినప్పుడు నాలుగైదు వారాలవరకు ఫలితాన్నిస్తాయి. రైతు ఈ విషయాన్ని తెలుసుకోవాలి. అంతేకాదు, అన్నిమందులు అన్ని తిప్తాలమీద పనిచేయవు. మందులను నిర్దిష్ట మోతాదు ప్రకారమే వాడాలి. తక్కువ వాడినప్పుడు పురుగు దానిపై మందులను ఎదుర్కొనే శక్తి పెంచుకొంటుంది. ఇట్టి పరిస్థితిలో ఈ మందులు మరొకసారి వాడినప్పుడు పనిచేయవు. విరివిరి వాడినా ఖర్చు ఎక్కువ.

రెండుమూడు మందులను కలిపికొట్టే అలవాటు అంతమందిదికాదు. ఒక రసాయనం మరొక దానితో కలిపినప్పుడు కలిగే ప్రభావాలు తెలియదు. అంతేకాక మందులను తప్పక స్ప్రేయరుతోగాని డస్టరుద్వారాగాని వాడాలి. కీటక తెగులు దాడిపు ఒకే సమయంలో ఒకప్రాంతంలో

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం
వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు

కనపడ్తుంది. కాబట్టి సొంత స్ప్రేయరు, డస్టరు ఎంతో అవసరం. పరికరాలు లేకపోతే (స్ప్రేయరు, డస్టరు) నష్యరక్షణ ఖర్చు ప్రదంగా చేయటం దుర్లభం. విహెచ్‌సి వంటి పొడులను చేతితో చల్లడం అనారోగ్యం. మందు పూత సరిగావుండదు. దానివల్ల పురుగులు కొన్నిళాగాల్లో దాపక వాటి విజృంభణకు దోహదం చేస్తుంది.

హిస్సా, అగ్గితెగులు, ఎలుకలు మొదలైనవి విస్తారంగా ఆశించినపుడు సామూహిక చర్యలు అవసరం. దాదాపు ప్రతిరైతు ఒకేసమయంలో నష్యరక్షణ చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఇట్లు చేయకపోవడంవల్లనే మనజిల్లాలో హిస్సా బెడద పెరిగిపోయింది. కాబట్టి కలరా, ప్లేగు వచ్చినపుడు చర్యలు తీసుకొన్నట్లే, ఉద్యమ రూపంలో సామూహిక చర్యలు రైతులు తీసుకోవలసిఉంటుంది. అందుకు గ్రామపెద్దలు రైతులు ఉద్యోగులకు సహకరించి నష్యరక్షణ చేపట్టాలి.

వరివంటలో నారుమడులలో నష్యరక్షణ చాలాముఖ్యం. ప్రతిరైతు తప్పనిసరిగా రెండుసార్లయినా మందును వాడాలి. పదిసెంట్ల నారుమళ్ళను కాపాడుటకు సుళువు. శుద్ధిచేసిన విత్తనమే వాడాలి. పదిపన్నెండు రోజుల తర్వాత నాటుటకు మూడు నాలుగురోజుల ముందు మందును తప్పనిసరిగా పిచికారి చేయాలి. గుళికలు వాడునపుడు వీటిని నారుమళ్ళలో ఒకవారం ముందు వాడాలి. నారుమళ్ళలో దిగువ కనవచ్చిన ఏమందు నైనా పిచికారి చేయవచ్చు. (ఎకరానికి కావలసిన మందు పేరు తెలుపడమైనది).

1] వరాథియాన్ 50 శాతం-300మి.లీ. 2] ఎండోల్ఫాన్ 35 శాతం-500 మి. లీ. 3] ఐహెచ్. పి. 50 శాతం డబ్బుయ్. పి. 2 కేజీలు 4] ఎకలాక్స్ 25 శాతం-400 మి లీ 5. పెనథియాన్ 50 శాతం-300 మి లీ. 6] కార్బాల్ 50 శాతం-1 కేజీ 7] మలాథియాన్ 500 మి లీ. 8] ఫాన్వల్ 24 శాతం 500 మి. లీ. 9] లీథాన్ 35 శాతం-500 మి లీ. 10] రోగార్ 30 శాతం-300 మి. లీ. 11] మెథాసిస్టాక్స్ 300 మి. లీ. 12] డెల్టామెథ్రిన్ 100 మి లీ. 13] ఫినటో గుళికలు 10 శాతం 8 కేజీ. 14] ఫూరడాన్ 7 కేజీలు 15] ఎకలాక్స్ 16] ఫిప్రోనిల్ గుళికలు 10 కేజీలు.

–కొరవ 9వ పేజీతో

నెల్లూరు జిల్లా వార్తలు

విలేఖరి

జూనియర్ కాలేజీలు

బుచ్చి, పొదలకూరు జూనియర్ కాలేజీలకు 19 తేది ప్రారంభోత్సవాలు జరగాల్సి వుండింది. కానీ ఆ రెండు కార్యక్రమాలూ వాయిదా పడ్డాయి.

రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 19 తేది రాకకూడా వాయిదా పడింది.

చేర్చుకున్నారు!

ఎమ్మెల్యేలు ఆనం సంజీవరెడ్డి, సను పాటి రామచంద్రారెడ్డిగార్లను ఇందిరా కాంగ్రెసులో చేర్చుకొన్నట్లు 14 తేది ఇందిరా కాంగ్రెసు ముద్ర వేశారట. వారిద్దర్నీ పార్టీలో చేర్చుకోవలసిందిగా ప్రధాన కార్యదర్శి శ్రీ బసాపింగ్ దాదాపు నెల్లూరికి పంచాయతీ మంత్రి చిన్నారెడ్డిగారికి వ్రాసినా, ఆయన నింతకాలం వాళ్ళను వెయిటింగ్ లిస్టులో పెట్టిపెట్టి, కడకు రేపో మాపో రెండు కాంగ్రెసులూ విలీనం కాబోతాయనుకొంటుంటే, ఇప్పుడు ఆ మోద ముద్ర వేశారు. నిన్న శాసనమండలిలోకూడా డెప్యూటీ చేర్మన్ వీరి ఇందిరా కాంగ్రెసు ప్రవేశాన్ని ప్రకటించారట.

ముత్తానికి వీరి తపస్సు ఫలించింది.

సర్వోదయ సర్దుబాటు

సర్వోదయ కాలేజి లెక్చరర్ల జీతాల సమస్య సర్దుబాటయింది; 21 తేది కాలేజి తెరుస్తున్నారు.

మూడునెలలుగా జీతాలివ్వలేదని లెక్చరర్లు క్లాసులు బాయ్‌కాట్ చెయ్యడంతో 8 తేది కాలేజి మూతవేశారు. కమిటీవారు రెండు నెలల జీతాలిస్తామన్నారు; కానీ లెక్చరర్లు ఏకగ్రీవంగా నిరాకరించారు. కడకు శ్రీ ఆనం సంజీవరెడ్డి మధ్యవర్తిత్వంతో 17 తేది ఒప్పందం కుదిరింది. మూడునెలల జీతాలు 30 తేది నాటికి చెల్లిస్తామని కమిటీవారు హామీ యిచ్చారట; లెక్చరర్లు ఏకగ్రీవంగానే అంగీకరించారట.

, , ,

వి. ఆర్. కాలేజిలో విద్యార్థి యూనియన్ ఎన్నికల ఘర్షణలవల్ల; 17 తేది నుండి ఇంటర్మీడియట్ క్లాసులు రద్దుచేశారు. మళ్ళీ 21 తేది తెరుస్తారట.

వీరారెడ్డి సత్రం

మద్రాసు రాయపేటలోని నెల్లూరీయుల దాతృత్వచిహ్నం వాకాటి వీరారెడ్డి ధర్మసత్రాన్ని తిరుపతి తిరుమల దేవస్థానం వారికి ఇవ్వబోతున్నారట. కొన్ని షరతులతో ఇవ్వడానికి ధర్మకర్తలసంఘం శ్రీ ఆర్. ఎల్. రెడ్డికి అధికారమిచ్చిందట. ఆ షరతులను టి. టి. డి. వారు ఆమోదించినట్లున్నారు.

సత్రం, చుట్టూవున్న ఖాళీస్థలం దాదాపు 20 లక్షలు ఖరీదు చేస్తుందట.

వెంకటాచలం శవం— హత్యా? ఆత్మహత్యా?

వెంకటాచలంలో తుమ్మలాటి మస్తాన్ (36) అనే రైల్వే హమాలీ 14 తేది రాత్రి అనుమానాస్పదమైన పరిస్థితుల్లో చనిపోయాడు. అదావు హత్యా, ఆత్మహత్యా అన్నదింతదాకా తేలలేదు.

మస్తాన్ 13 తేది నుండి ఎత్తనసీసా దిందకుండా తాగుతున్నాడట. 14 తేది సాయంత్రం 6 గంటలకు ఇంటికొచ్చి భార్యనడిగి దువ్వటి తీసుకొని, ప్రక్కనే వున్న ఇంటిలోకిపోయి పడుకొన్నాడట. మరొక గంట తర్వాత అతని భార్య వెళ్ళిందట— విల్చుకరాను. వెళ్ళి చూచేసరికి అతని శవం; మెడకు తువ్వాలుతో, కట్టబడిందట.

ఐనా ఇది ఆత్మహత్య కాదనే అనుమానం ఉంది. కారణం- అతని శరీరం మీద 6 గంటలవ్యవధిలోని గాయాలు ఆ తర్వాత ఉండటం; మరొక కారణం- ఆ ఇల్లు అతను ఉరిలో సుళువే ఎత్తలేకపోవడం. శవం ప్రేలాడిలేదట; ఉరి త్రాడుతో కూడావెళ్లి ఉండిందట. ముందు రోజు అతనికి ఎవరితోనో ఘర్షణ జరిగిందని అంటారు. ఐనా పోస్టుమార్టెం రిపోర్టు రానిదే దాని నైజం తెలియదు.

మరణాలు

ప్రసిద్ధన్యాయవాది శ్రీ రేపూరి వెంకట కృష్ణమూర్తి (74) 14 తేది మరణించారు. కృష్ణమూర్తిగారు లాయరుగా ఎంత ప్రతిభ వంతులో వ్యక్తిగా అంత సౌమ్యులు. కేసులో సత్తా లేకపోయినా కృష్ణమూర్తిగారైతే గెలిపించగలరని కక్షిదారుల్లో ఒక నమ్మకం. ఎప్పుడూ ఎవర్నీ పల్లెత్తుమాట అనిగానీ, ఏ విషయంమీదా తన అభిప్రాయం వెల్లడించిగానీ ఎరుగరు. అంతటి వివాదరహితుడు.

కృష్ణమూర్తిగారికి ఇద్దరు కుమారులు.

, , ,

నార్త్‌మోపూరు రైతు, కాంట్రాక్టరు శ్రీ రేబాల కోదండరామరెడ్డి (51) 11 తేది మరణించారు. ఆయనకు ముగ్గురు కుమారులు.

ఐదు లక్షల విరాళం

కోవూరీయుడు, హైదరాబాదు శ్రీదేవి హోటలు యజమాని శ్రీ పవ్వేరు సుందర రామరెడ్డి గుంటూరు జిల్లాలోని కోటప్ప కొండమీద రోడ్డువెయ్యడానికి 5 లక్షల రూపాయలు విరాళం వాగ్దానం చేశానని చెప్పారు. ఆ రోడ్డుకు మొత్తం 32 లక్షలు అవుతుందట. సుందరరామరెడ్డి కోటప్ప కొండ ఆలయ ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు.

ఇంత ఔదార్యం చూపిన శ్రీ సుందర రామరెడ్డిని అభ్యాన్సుగా అభినందిస్తున్నాం; అదేత్రోనే నెల్లూరులోకూడా ఒక సత్కార్యానికి పూనుకోవల్సిందిగా కోరుతున్నాము.

టెలిఫోన్ తీగెలు— విధ్వంసం

ఈ నెలారంభంనుండి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఎవరో దుండగులు టెలిఫోన్ తీగెలు కత్తిరించేస్తున్నారు. మరి 10, 11 తేదుల్లో అయితే కోట, వాకాడు మధ్య దగ్గరదగ్గరగా కత్తిరించి పారేశారు. 18 తేది వాకాడులో ముఖ్యమంత్రి కార్యక్రమానికి అంతరాయం కల్గించాలనే దురుద్దేశంతో చేసినట్లున్నారు. ఈ దుర్బుద్ధి ఎవరిదో తెలియదుగానీ, ఒక్క వాకాడు లైన్లేగాదు, ఆత్మకూరు, కావలి, నెల్లూరులో చాలాచోట్ల తీగెలు కత్తిరించేశారు. నష్టం దాదాపు 10 లక్షలుండవచ్చునని టెలిఫోన్ శాఖీయుల అంచనా.

వాకాడుకు ఇందిరాగాంధీ



శ్రీమతి ఇందిరాగాంధీ 27 తేది మధ్యాహ్నం 1-30 గంటలకు వాకాడు వస్తున్నారు. స్వర్గీయ బాలకృష్ణారెడ్డిగారి కుటుంబాన్ని పరామర్శించి, సంస్థలను చూచి, సభలో పాల్గొంటారు.

ఇందిరాగాంధి సూళ్ళూరుపేట సభలోకూడా ఉపన్యసిస్తారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	900-00
2508 (కొత్తది)		700-00
(పాతది)		820-00
ఐ. ఆర్. 20		830-00

*

(1వ పేజీకొరవ)

ఉన్నాయి. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖకు చెందిన ముగ్గురు మంత్రులది సవతిపోరుగా ఉంది. సుధాకరరావు, ఓబులురెడ్డి, దాసు గార్లకు ఒకరంటే ఒకరికి బొత్తిగా గిట్టడం లేదు. అందువల్ల ఇంజనీర్లు వగైరా ఉద్యోగులు అరకాటానపడుతున్నారు. చీఫ్ ఇంజనీర్లయితే చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు; వారి పరిస్థితి ముగ్గురు భర్తలతో వేగడంగావుంది. ఈ పోట్లాటలు ముఖ్యమంత్రి గమనించి, ఏ ఇంజనీరు ట్రాన్స్‌ఫర్‌కైనా తన ఆమోదముద్ర వుండితీరాలని ఉత్తర్వులు వేశాడు.

ఈ అంతరంగిక విభేదాల వల్ల మంత్రిత్వశాఖల్లో పెద్దమార్పులు తప్పనిసరి అవుతున్నాయి. ఆ మార్పులు చెయ్యందే ఈ కీచులాటలుపోవు. కనుక ఈ కీచులాటలు చాలా పిల్లతరహాగాను, అసహ్యంగానూ ఉన్నాయి.

*

WANTED

Wanted one Accountent - Cum - Typist with one or two years experience.

Contact :
JAYALAKSHMI CHEMICALS
10/237 Stonehousepet
NELLORE.

రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు

ట్రంకురోడ్డు (ఫోన్ 138) నెల్లూరు

14-8-78 తేదిన జరిగిన బెనిఫిట్ స్కీములో గెలుపొందిన వారు

స్కీము నెం. 17, డ్రా నెం. 12 గెలుపొందినవారి నెం. 58. ఎం. రాధాకృష్ణ మూర్తిగారు, హెడ్‌మాస్టరు డి. ఎన్. హెచ్. ఐ. స్కూల్, ఉస్మాన్‌సాహెబ్ పేట, నెల్లూరు.

స్కీము నెం. 18, డ్రా నెం. 9 గెలుపొందినవారి నెం. 89 వరగంటి ఫణిరాజకుమార్ C/o పద్మావతమ్మ, 20/611 మహాలక్ష్మమ్మ వారి వీధి, మూలపేట, నెల్లూరు.

స్కీము నెం. 19 డ్రా నెం. 8 గెలుపొందినవారి నెం. 157 అనుజా తులసి బృందావనంగారు స్టోన్‌హౌస్‌పేట నెల్లూరు.

స్కీము నెం. 20 డ్రా నెం. 5 గెలుపొందినవారి నెం. 145 కోట వెంకట సుబ్బమ్మగారు C/o కోట సూర్యప్రకాశం గారు పోస్టుమాస్టరు, బృందావనం నెల్లూరు.

21వ గ్రూపు ప్రారంభించినాము కొద్దినెంబర్లు మాత్రము ఖాళీవున్నవి. వెంటనే మెంబర్లుగా చేరండి.

Nellore District Badminton (Shuttle) Championship

For the year 1978-79
on 26th 27th August 1978

Entry forms should reach on or before 23rd August 1978

Further Particulars Contact
Secretary
KANAKAMAHAL
NELLORE.

శ్రీ లక్ష్మీ నృసింహాయనమః

వేదగిరిపై శ్రీ ఆదిలక్ష్మీదేవికి 25 8-78 శుక్రవారం

లక్షార్చనలు జరుగును

వాతా వెంకటశేషయ్యగారిచే పూజా. కుంకుమ సమర్పించబడును

భక్తులెల్లరూ ఈ సదవకాశమును చక్కగా వినియోగించుకొని, శ్రీ అమ్మవారిని దర్శించి, సేవించి శ్రీ లక్ష్మీఅమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులుకాగోరుచున్నాము.

నరసింహులకొండ | లక్షార్చనకమిటి

సెప్టెంబరు 1 తేది ఆఖరు శ్రావణ శుక్రవారం కూడా లక్షార్చనలు జరుగును.



10-8-78 తేది టౌన్‌హాల్లో "నది" కావ్యావిష్కరణ సందర్భంలో డా. బి. గోపాలరెడ్డి, కృతికర్త పి. వి. కృష్ణారెడ్డి, కవి శ్రీ మోనా, హనుమద్వాణి కార్యదర్శి శ్రీ జి. నరసింహం. ADVT.



వాకాడు సంస్థల్లో భోజనం ఏర్పాటు చూస్తున్న మంత్రి జనార్దనరెడ్డి, ముఖ్యమంత్రి చెన్నారెడ్డి, మంత్రులు వెంకట్రామిరెడ్డి, పద్మనాభరాజు; ఆ విద్యా సంస్థల కార్యదర్శి ఎల్. పద్మనాభరెడ్డి మధ్య సజీవప్రతిమగా నిలబడిన బాలకృష్ణారెడ్డిగారి ఫోటో

ముఖ్యమంత్రి

(2వ పేజీకొరవ)

ద్వైవమని మంత్రి శ్రీ దాస్ అన్నారు. 'ఆయనొక కర్మయోగి' అన్నారు శ్రీ వేదాంతరావు.

అన్నీ కాదుగానీ, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి ఉపన్యాసం ఉత్తేజకరంగా ఆవేశపూరితంగా సాగింది. దాదాపు ముక్కాలుగంటసేపు మాట్లాడారు "హరిజనోద్ధరణకు గాంధీమహాత్ముడు ఆరంభించిన మహోద్యమాన్ని బాలకృష్ణారెడ్డిగారు ఒక మారుమూల గ్రామంలో నెమ్మదిగా పట్టుదలగా కొనసాగించారు". అన్నారు చెన్నారెడ్డిగారు. "ఈనాడు మేము ఏదైతే చెప్తున్నామో అది నలభయ్యేళ్ళనాడే ఆయన చేసి చూపించారు. మన బిడ్డల భవిష్యత్తుకు గట్టిమైన పునాదులు వెయ్యాలనే తలంపు కల్గినవన్నీ ఈ సంస్థలు మరస్థలికావు; ఇక్కడి ప్రతి పట్టమూ నన్ను కదిలించివేసింది. ఇదొక విశిష్టమైన సేవ. దాదాపు మూడువేలమంది విద్యార్థులున్న ఈ సంస్థల్లో 2600 మంది భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారంటే ఇది అపూర్వమనే అనా"లన్నారు ముఖ్యమంత్రి.

ఈ సంస్థలను విమర్శించేవారి మాట వచ్చేసరికి చెన్నారెడ్డిగారు ఉద్రిక్తంగా మాట్లాడారు. మంచిపనులు చేసేవార్ని విమర్శించేవారెప్పుడూ వుంటారని, కడకు మహాత్మజీ కూడా దుయ్యబట్టారని, 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' అనేపుస్తకంలో గాంధీజీని విమర్శించిన తీరు చూస్తే, ఏ వ్యక్తికైనా మనుషులేనా అనిపిస్తుందని; అటువంటి వారే వాకాడు సంస్థలనుకూడా విమర్శిస్తున్నారని; అది విన్నప్పుడు మనస్సులో బాధకల్గుతుందని అన్నారు. తాను 1962లో వచ్చినప్పుడెంత క్రమశిక్షణతో ఉన్నాయో, ఇప్పుడూ అట్లాగే నడుస్తున్నాయని; ఉజ్జ్వలమైన చరిత్రకల్గిన ఈసంస్థలను చూచి కన్నుకుట్టినవారు విమర్శిస్తే దాన్ని విస్మరించడం మంచిదని అన్నారు.

బాలకృష్ణారెడ్డిగారి స్మారకచిహ్నంగూర్చి చెప్తూ, "నేత్రవైద్యశాల స్థాపించాలన్నారు; అదేమంత పెద్దపనికాదు. కానీ అంతకంటే గొప్పబాధ్యత ఈ సంస్థలను యథాతథంగా నడపడం. ఆ బాధ్యత ప్రభుత్వం మీదకూడా ఉంది. ఈ సంస్థల్లో నేనూ భాగస్వామినికావాలి; వాటి ఆశయాన్ని నెరవేర్చుకోడానికి ఈ సంస్థలను ఉపయోగించుకోవాలి" అని ఆవేశపూరితంగా అన్నారు. ఈ 'మహత్తరసేవను ప్రజలే కాదు, ప్రభుత్వంకూడా మరచిపోద'న్నారు.

తర్వాత నేటి విద్యావిధానాన్ని చెన్నారెడ్డిగారు కాస్త మాటుగానే విమర్శించారు. ఇప్పటి విద్యార్థులు బడికి మోసుకపోయే బరువైన పుస్తకాలు ఒక్క పెద్దబాలశిక్షకు సరితూగవని ఆయనంటారు. ఒప్పుకోవడం, ఒప్పుకోనకపోవడం మన ఇష్టమనుకోండి! రాష్ట్రంలో 700 ఆదర్శపాఠశాలలు స్థాపించి, వాటిలో యోగాభ్యాసం, నగర సంకీర్తనాది గురుకుల విద్యావిధానాలను అమలు పర్చబోతున్నారట. సత్యసాయిబాబా విద్యాసంస్థలను ముఖ్యమంత్రి మెచ్చుకున్నారు. అంతమాత్రాన తాను ఒక మతాన్ని సమర్థిస్తున్నానుకోవద్దని; ఆ సంస్థల నిర్వహణను తాను ప్రశంసిస్తున్నానని అన్నారు. కాన్వెంట్లను 'గాడిదపనుల'తో పోల్చారు; టీచర్లు గుణమైన 'గురువులు' కావాలని బోధించారు; ప్రతివిద్యా సంస్థా ఒక విద్యానగర్ కావాలని అన్నారు. వాకాడుసంస్థల విషయంలో జనార్దనరెడ్డికి తాను అన్నివిధాలా సహకరిస్తానని వాగ్దానం చేశారు.

బాలకృష్ణారెడ్డిగారి సేవా జీవితాన్ని రేఖామాత్రంగా తెలియజేసే 'మహనీయ స్మృతి' అనే చిరుపొత్తాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

సభలో సినిమా రచయిత శ్రీ వెంకుకూరి జాన్సన్, తిరుపతి రచయిత శ్రీ పులికంటి కృష్ణారెడ్డి, కోటకవి డాక్టర్ శంకర్ మాటలతోపాటు పాటలూ పాడి బాలకృష్ణారెడ్డిగారికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సభలో ఒక చిత్రం— బాలకృష్ణారెడ్డిగారు వేదికమీద ప్రత్యక్షం కావడం. అటువంటి సభలో ఆయన కూర్చొనివున్న ఒక ఫోటోను లైఫ్ సైజుకు ఎన్‌లార్జ్ చేయించి వేదికమీద అమర్చారు. తటుక్కునచూస్తే బాలకృష్ణారెడ్డిగారే ననిపించింది, బాలకృష్ణారెడ్డిగారి సంస్మరణగా ఆరుద్ర 'అన్నదాతా, అక్షయప్రదాతా' అనే గీతం వ్రాశారు. ఈ సభకోసం జాన్సన్ 'స్వాగతమోయీ' అనే పాట వ్రాశారు. వాటిని సంగీతదర్శకుడు తాతినేని చలపతిరావు చక్కగా ట్యూన్ చేసి, శ్రీమతి రమణ, విల్సన్‌లత శ్రావ్యంగా పాడించారు.

శ్రీ సి. వి. శేషారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. వర్షం తొలుత జల్లుగా మొదలై, సభ పూర్తయ్యేసరికి జోరున కురిసినా ఒక్కరూ కదల్లేదు. అసలు ముఖ్యమంత్రి ఉపన్యాసం వింటుంటే వాన గీన ఏమీ గుర్తురాలేదు.

ముఖ్యమంత్రి తొలుత విద్యానగర్ కాలేజి సందర్శించారు, ప్రిన్సిపాల్ శ్రీ డి. బాలకృష్ణారెడ్డి స్వాగతించి, కాలేజిని చూపించారు. తర్వాత మధ్యాహ్నం ఒక అరగంటసేపు కోట వెళ్ళివచ్చారు ముఖ్యమంత్రి. ఇక్కడొకమాట చెప్పాలి. కోటకు వాకాడుకు ఎంత దూరం? రాజకీయంగా ఎంత విభేదించినా వ్యక్తిగత సంబంధాలు చెడిపోనక్కర్లేని అవసరంలేదుగదా? నల్లపరెడ్ల వైఖరి చూస్తుంటే మన రాజకీయాలు ఎంత దౌర్భాగ్యస్థితికి దిగజారాయా అనిపిస్తుంది. ఎంతటి బద్ధవిరోధులైనా ఇటువంటి విపత్తుల్లో తమవైషమ్యాలను అవతలపెట్టి, కనీసం మర్యాదకోసమైనావెళ్ళి పలకరించి రావడం మన సంప్రదాయం. తరతరాలుగా కుటుంబాలమధ్య రాకపోకలులేనివారు సైతం ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తుంటారు. బాలకృష్ణారెడ్డిగారి మరణ సందర్భంలో జనార్దనరెడ్డికి రాజకీయంగా విభేదించేవారుకూడా వాకాడువచ్చి విచారించి వెళ్ళారు. కానీ నల్లపరెడ్లుమాత్రం బాలకృష్ణారెడ్డిగార్ని చూడ్డానికిగానీ కనీసం ఆయన మరణానంతరం అంత్యక్రియలకుగానీ రాలేదు ఐనా మేము దానిపై వ్యాఖ్యానించదలచుకోలేదు; వ్యాఖ్యానించ లేదుకూడా. ఇటువంటి విషయాలు వారివారి సంస్కారానికి సంబంధించినవి, సంప్రదాయానికి అనుబంధించినవి. కాబట్టి మనం ప్రశ్నించలేము. ఐతే సంతాపసభకోసం ప్రత్యేకంగా వచ్చిన చెన్నారెడ్డిగార్ని పనిగట్టుకొని కోటకు ఆహ్వానించడం అసందర్భంగాను, అనుచితంగాను, అమర్యాదకరంగానూ వుందని చెప్పక తప్పదు.

సభకుముందు పత్రికలవారితో ముచ్చటిస్తూ, బాలకృష్ణారెడ్డి స్మృతి చిహ్నం ఏ విధంగా ఉండాలన్నది ఇంకా కానొక నిర్ణయానికి రాలేదని; కంటి అస్పత్రి ప్రతిపాదనకూడా ఉందని, అది దాతలవిరాళాల మీద ఆధారపడివుందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యారంగంలో చాలామార్పులు రావల్సివుందని; వాకాడువిద్యాసంస్థల విధానాన్ని విద్యారంగంలో అమలు పరిస్తే సత్ఫలితాలుంటాయని అన్నారు. నెల్లూరు బాలభవన్ మానభంగోదంతంగూర్చి పత్రికలవారు ముఖ్యమంత్రికి పూసగుచ్చినట్టు చెప్పారు.

మొత్తంమీద వాకాడు చరిత్రలో ఇదొక మరపురానిఘట్టం. వాకాడుకు మంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు వగైరాగా చాలామంది వచ్చారు కానీ ఈ సభకు వున్నంత విశిష్టత యిక దేనికీ లేదు. నిజానికి ఆ జనసందోహం చూస్తుంటే బాలకృష్ణారెడ్డిగారి జీవితం చరితార్థమైందని మరొకసారి అనిపించింది. మధ్యాహ్నం మీదనైతే అది జనప్రవాహమే. ఒకరు పిలిస్తే వచ్చినవారా? ఎవరి మొహమాటానికో వచ్చినవారా? ఎక్కడెక్కణ్ణుంచో తమంతతాముగా తరలివచ్చారు; తండోపతండాలుగా వచ్చారు. ఆ శ్రద్ధా భక్తులు చూస్తుంటే, అన్నిరోడ్లూ వాకాడుకే దారి తీస్తున్నాయా అనిపించింది! ఒక వ్యక్తి మరణించిన తర్వాతకూడా ఇంత విశేషంగా జనాన్ని ఆకర్షించగల్గాడంటే ఆయన్ను 'అమరజీవి' అనాలి. అమరజీవి బాలకృష్ణారెడ్డి. ★

జిల్లావార్తలు

(2వ పేజీ కొరవ)

స్థలు టాక్సీలో వెంబడించి, లారీని తరిమి పట్టుకొని. డ్రైవరును కోవూరు పోలీసులకు అప్పగించారు.

ఇటువంటి ప్రమాదాలు ఎందువల్లనో నార్తురాజుపాళెంవద్ద ఎక్కువగా జరుగుతున్నట్టున్నాయి. 5 తేదీ మరొకలారీప్రమాదంలో, బషాందు కూలీమస్తాన్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రికితీసుకొని వెళ్ళేలోగానే మరణించాడట. ఆ ప్రాంతంలో ఒక కానిస్టేబుల్‌నైనావేస్తే లారీలకు కొంతైనా అదుపు వుంటుందేమో!

కొండాగుంటకు వెలుగు

గూడూరుకి ఐదుమైళ్ళలో కొండాగుంట అనే గ్రామం ఉంది. ఈదేశ దౌర్భాగ్య స్థితికి అదొక చిన్న నమూనా అని చెప్పవచ్చు రోడ్డులేదు, బడిలేదు, వీధులులేవు, వైద్యసౌకర్యం అచుట్టుప్రక్కల యెక్కడా లేదు. ఇవన్నీపోనిండి, కనీసం త్రాగడానికి మంచినీళ్లయినా లేని గ్రామం అది.

శ్రీ జనార్దనరెడ్డి పార్లమెంటు సభ్యుడుగా ఆ ప్రాంతాల్లో పాదయాత్ర చేసివచ్చాడు ఆ ఊరికి వెళ్ళారట; దాని పరిస్థితిచూచి మంచినీళ్ల బావి, కరెంటు తెప్పించడానికి ప్రయత్నిస్తానని వాగ్దానం చేశారట. ఆ రెండు వాగ్దానాలూ తాను మంత్రి అయినవెంటనే నెరవేర్చాడు జనార్దనరెడ్డి మంచినీళ్ళబావికి 30 వేల రూపాయలు మంజూరు చేయించారు; త్రవ్వకం జరుగుతూంది. విద్యుద్దీపాలకు మొన్న 15 తేదీ ఆయనే స్విచాన్ చేశారు. ప్రత్యేక గ్రామ విద్యుద్దీకరణ పథకం క్రింద ఒక్కొక కొనసభ్యుడు రెండేసి గ్రామాలకు కరెంటు యిప్పించుకోవచ్చు. దానిక్రింద గూడూరు ఎమ్మెల్యే శ్రీ పత్రాప్రకాశరావు కోటాలో ఈగ్రామానికి విద్యుచ్ఛక్తి వచ్చింది,

సభను అధ్యక్షించిన శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఈ ప్రాంతంలో ఇంక రెండు గ్రామాలకు – కుందుకూరు, వెదిచెర్లకు-కూడా కరెంటుకావాలని కోరారు. కొండాగుంటకు రక్షిత మంచినీటి పథకం కావాలన్నారు ప్రకాశరావు. జిల్లాలోని మొత్తం 1057 గ్రామాల్లో 570 గ్రామాలకు విద్యుద్దీకరణ పూర్తయిందని, గూడూరు, నెల్లూరు, నాయుడుపేట, ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాలకు విద్యుద్దీకరణకు పథకాలు తయారై వున్నాయని విద్యుత్‌శాఖ ఎస్. ఇ. శ్రీ వి. వి. రెడ్డి తెలియచేశారు. గూడూరుతాలూకా అవసరాలనుగూర్చి మాజీ సమితిరాజులు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి, శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి మాట్లాడారు.

ఒక హరిజనుడు మంత్రికి మాలవేసి, తనకు మూడేళ్లక్రితం పట్టాలిచ్చినా భూమి యివ్వలేదని చెప్పుకున్నాడు. దానిమీద జనార్దనరెడ్డి గ్రామాధికారులను తీవ్రంగా మందలించారు; మనస్సు మార్చుకోమని సలహా యిచ్చారు. గూడూరు పడమటి పల్లెలు ఉదయగిరి తాలూకాకన్నా వెనుకబడిన ప్రాంతాలని, ఈ ప్రాంతాన్ని తనదిగా భావించి అభివృద్ధికి కృషిచేస్తానని జనార్దనరెడ్డి హామీయిచ్చారు. ఆ ఊరికి హైస్కూలు కావాలన్న కోర్కె ప్రస్తావించి, ఆ పరిసర గ్రామాలన్నిటి సర్వే చేయించి, అవసరమైతే హైస్కూలు నెలకొల్పుతామని అన్నారు. ఒకప్పుడు జీవ, హైస్కూళ్లు అవసరాలనుబట్టిగాక, తమ మనుషులకు ఒకటి రెండు ఉద్యోగాలివ్వుకోడానికి నెలకొల్పారని; ఇకమీదట అట్లా జరగదని అన్నారు.

తర్వాత కొండాగుంట, వెదిచర్ల, పాలిచర్ల గ్రామాల హరిజన గిరిజనాదులకు మంత్రి పట్టాలు పంచిపెట్టారు. తూతూమంత్రంగా నాలుగు పట్టాలిచ్చి చక్కాలేచి పోవడంకాదు; పొలం ఎక్కడుందో తెలుసా, భూమి చూపించారా అని ప్రతి ఒక్కణ్ణీ అడిగి అందరికీ పట్టాలు పంచిపెట్టాడు మంత్రి. సర్పంచ్ శ్రీ వాకాటి సుందరరామిరెడ్డి వందనాలు చెప్పారు. ★

జనవాణి

(3 వ పేజీకొరవ)

క్లాసులో పాసైనట్టు, ఇంగ్లీషులో 32 మార్కులు వచ్చినట్లు బోర్డువారు తెలియచేశారు. క్రితంలెక్కల్లో 34 మార్కులతోనే వచ్చింది; పరీక్షతప్పిననాకు సెకండ్‌క్లాస్ వచ్చింది. ఇంటర్‌పాస్‌కాగానే సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ చేరాలనుకొన్నాను. కానీ బోర్డువారి ఈ అవకతవకవల్ల చేరలేకపోయాను. ఈ విధంగా ఎంతమంది విద్యార్థులు హతాశులవుతున్నారో, ఎందరు నిరాశోపహతులై జీవితం శూన్యమైనట్లు భావిస్తున్నారో తెలియదు. ఇది కేవలం బోర్డువారి అశ్రద్ధే. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయంలో ఇంత అశ్రద్ధగా ఉండడం మహాదారుణం. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం వారికి తగనిపని.

కుమ్మరిపాళెం —సి. వసంత ★

మేము–మీరు

(3 వ పేజీకొరవ)

నెల్లూరు డివిజన్‌ను 254 గ్రామపంచాయతీలుగాచేసి, ఐదు పంచాయతీసమితులు ఏర్పాటుచేశారు. అదేవిధంగా కావలి డివిజన్‌ను 224 గ్రామపంచాయతీలుగాచేసి, ఐదు సమితులను ఏర్పాటుచేశారు. కానీ గూడూరు డివిజన్‌లో మాత్రం నాలుగు సమితులను ఏర్పరచారు. అంతేగాక, నాయుడుపేట కేంద్రంగావున్న సమితిని రద్దుచేసి, మూలమున్నకోటకు అసౌకర్యం కల్పించారు. ఇది కేవలం పలుకుబడికల్గిన వ్యక్తుల ప్రాబల్యంవల్ల జరిగినపని.

కాబట్టి ఇప్పటికైనా, ప్రభుత్వం సవరించి, గూడూరు డివిజన్లోని మూడు తాలూకాల మధ్యవున్న నాయుడుపేటను కొత్త తాలూకాగా ఏర్పాటుచేయుని.

తుమ్మూరు —పసల పెంచలయ్య ★

మంథన్

రేపటి సమాజానికి శ్యామ్‌బెనెగల్ నిర్మాణాత్మక సూచనలు

శ్యాంబెనెగల్ 'అంకుర్' చిత్రం ముగింపులో ఒకపిల్లవాడు రాయి విసిరి ఉండారు గ్లాసు కిటికీ పగలగొడ్తాడు. అది విప్లవాంకురమని దర్శకుడు సూచిస్తాడు. తర్వాత 'నిశాంత్'లో మరొక అడుగు ముందుకు వేస్తాడు శ్యాంబెనెగల్. అందులో ఒక వీర ఉపాధ్యాయుడు తన కుటుంబాన్ని అన్యాయంగా వినాశనంచేసిన భూస్వామిని సామూహికశక్తితో నిర్మూలించడం చూపుతాడు. 'అంకుర్'లో అంకురించివట్టి చూపిన విప్లవం 'నిశాంత్'లో నిండుకొమ్మకున్నదన్నమాట.

ఆ రెండుచిత్రాలతర్వాత 'మంథన్'లో దర్శకుడు శ్యాంబెనెగల్ మేధాశక్తి, దర్శకత్వప్రతిభ మించి స్పష్టపడుతుంది. ఇది అనేకవిధాలుగా ఏనూక్ష్మమైన విశిష్టమైన చిత్రం. అంకుర్, నిశాంత్ చిత్రాల్లో చెడును వివరించడం మాత్రమే చూపుకాదు; కాని ఇందులో మంచిని ప్రోత్సహించడం చూపుకాదు. ఆ రెండుచిత్రాల్లో నిర్మూలనకు ప్రాధాన్యమైతే, 'మంథన్'లో నిర్మాణానికి ప్రాముఖ్యం యిచ్చాడు. మరొకమాటలో చెప్పాలంటే మొదటి రెండుచిత్రాల్లో రక్తం ప్రవహించింది; ఇందులో పాలధారలకి వెన్నతీయడం కనిపిస్తుంది.

అసలు 'మంథన్' చిత్ర నిర్మాణమే విశిష్టం; ప్రపంచచలన చిత్ర చరిత్రలోనే అపూర్వం. గుజరాత్ రాష్ట్రంలోని పదిలేలమంది పాలవర్తకులు తలా కొంత వేసుకొని, తమ వృత్తిమీద ఒకచిత్రం నిర్మించమనిందిగా శ్యాంబెనెగల్‌ను కోరారు. ఏ సంవత్సరాడో, లేక ఏ ఐదో పెట్టుబడి దారుడో సినిమా తీయమని ప్రముఖ దర్శకుణ్ణి అడగడం సర్వసాధారణంగా జరుగుతుంది కాని, ఇట్టా సాధారణ వర్తకులు ఒకమంచి వృత్తి మీద సినిమా తీయమని కోరడం అపూర్వం. దీని అర్థం- వాళ్ళు లాభాల నార్జించే దృష్టికోణాక్ష, తమ సమస్యను ప్రజలకిబిందానే లక్ష్యంతో చిత్ర నిర్మాణానికి దిగారన్నమాట. ఇది అరుదు. పైగా ఇంతదాకా ఏ దర్శకుడికీ జరగని

శ్రీ ఎం. విద్యాసాగర్
పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్

గౌరవం ఇది- సమకాలీన సమస్యల్లో సహకారోద్యమాన్ని ఇతివృత్తంగా తీసుకొన్న మొట్టమొదటి చిత్రం 'మంథన్' కావచ్చు.

గుజరాత్‌లో ఒక ఊరు. ఆ ఊళ్ళో చాలామంది నిత్యం పాలు అమ్ముకొని జీవిస్తే పేదసాదలు. మిశ్రా(అమరీష్‌పూరి) అనే గుత్తవ్యాపారి వాళ్ళవద్ద చౌకగాకొని పట్నంలో లాభాలకు అమ్ముకొంటుంటాడు. ఆ ఊరికి కొత్తగావచ్చిన పశువైద్యాధికారిగా [గిరీష్ కర్నాడ్] ఈ దోపిడీని అరికట్టడానికి పూనుకొంటాడు. పాలవర్తకులందర్నీ సమీకరించి, వారికొక సహకార సంఘాన్ని నెలకొల్పాలనుకొంటాడు అతడే ఆ పశువుల డాక్టరుకు రెండు ప్రతిబంధకాలేర్పడ్తాయి. ఒకటి- మిశ్రా; రెండు- అనాదిగా సమాజంచేత అణగద్రొక్కబడడం వల్ల సంఘజీవనాన్ని ద్వేషించే హరిజనయువకుడు [నసిరుద్దీన్‌షా]. డాక్టరు మొదట జాగ్రత్తగా వ్యవహరిస్తాడు. మిశ్రాకు రాజకీయ ప్రత్యర్థి అయిన సర్వంద్ సహాయంతో సహకారసంఘం పల్లకరిగే లాభాలనుగూర్చి ప్రజలకు నచ్చ చెప్పాడు. మరొకవైపు, హరిజన యువకుణ్ణి పోలీసుకోనునుంచి కపాడి, అతనికి తనపై విశ్వాసం కుదిరేట్లు చేసుకుంటాడు. దాంతో ఆ ఊళ్ళోని హరిజనులందరూ డాక్టరును అనుసరిస్తారు; సహకార సంస్థ స్థాపించబడుతుంది.

అక్కడ్నుంచి కథ మరొక మలుపు తిరుగుతుంది. సొసైటీ ఎన్నికల్లో సర్వంద్ ఓడిపోయి, హరిజనయువకుడు అధ్యక్షుడవుతాడు. ఆ అవమానం భరించలేక సర్వంద్, మిశ్రాతో చేతులు కలుపుతాడు. ఇద్దరూ కలిసి కుట్రతో గ్రామ ప్రజల్ని తమతమ్ముకు తిప్పుకొంటారు. అంతటితో పాలవర్తకులు సహకార సంఘాన్నుంచి విడిపోయి, యథాప్రకారం మిశ్రాకు పాలు అమ్మడం మొదలుపెడ్తారు.

ఇంతలో ఆ పశువైద్యాధికారికి బదిలీ అవుతుంది. నిస్పృహతో ఊరువిడిచి వెళ్ళిపోయే సమయంలో హరిజన యువకుడు ముందుకువచ్చి, ప్రజల కన్నుతిప్పి, సహకార సంఘాన్ని నిలబెడ్తాడు. ప్రజల సంస్థను ప్రజలే నిలుపుకొనగలరనే ఆశావాదంతో చిత్రం ముగుస్తుంది. ఏ హరిజనుడైతే మొదట్లో డాక్టరును తీవ్రంగా ప్రతిఘటించి, అతని ఇంటిమీద రాళ్ళు రువ్వుతాడో, అతడే చివరికి పడిపోతున్న ఇంటిని నిలబెడ్తాడు.

ఈ చిత్రంలో ఒక్క అంగుళమైనా వృథాకాలేదు; అనవసరంగా ఒక్క మాటైనా లేదు. ప్రేమ ఉంది. ఐతే అది వాస్తవ జీవితంలో సామాన్య మనుషుల మధ్య కలిగే ప్రేమేకాని, కృత్రిమత్వం కనబడదు. విరహమూ ఉంది; కాని ఎంతో సహజంగా ఉంది. గుండెలు మండిపోయే కష్టాలున్నాయి. కాని కడవత్పుగా కన్నీరు కార్చరు. హాయిగానవ్వే నవ్వులా వేశాలా ఉన్నాయి. ఐతే అరటివండు తొక్కి జారివడే ఒవూనరీలేదు. ఆదర్శాలున్నాయి. అవి పాత్రల అంతరాంతరాల్లో కనిపిస్తాయేగాని ముఖానికి ఎదవు; వాటిని వల్లెవేస్తూ చెప్పడు ఆడే నటనాయకులా లేరు.

-కొరవ 9వ పేజీలో

ఓ కూనలమ్మా

** 'రసిక'

విశ్వమంతయు గంటి
ద్వార్ది దాప్తిను వంటి
నటుడెవడు భేదంటి
ఓ కూనలమ్మా!

నటనాలయమునందు
నటుడు "స్థానము" నందు
నటరాజ పసికందు
ఓ కూనలమ్మా!

నటనలో కోవిదుడు
నటులు కొల్వెడు నటుడు
బళ్ళారి రావుడు
ఓ కూనలమ్మా!

వేమన్న హృద్గతము
పోతన్న ఇంగితము
నాగయ్య కవగతము
ఓ కూనలమ్మా!

అందాల హిమబాల
మందార సుమమాల
నాటి కాందన మాల
ఓ కూనలమ్మా!

నటనమాడు మధుమారి
పాట సుమనోహారి
ఆమె సూర్యకుమారి
ఓ కూనలమ్మా!

అక్షరాల నగ్నులను
కవనమ్మ నొక్కెడను
కన్నాంబ రమ్మలను
ఓ కూనలమ్మా!

ఆలరించు అభినేత్రి
రంజింపు రచయిత్రి
భానుమతి రవగాత్రి
ఓ కూనలమ్మా!

సకల కళలకు వసతి
రస జగత్తుకు ప్రాతి
భారతియె భానుమతి
ఓ కూనలమ్మా!

అభినయమున తపస్వి
సుస్థిర విర యశస్వి
నటమాంత్రికుడు 'ఎస్వి'
ఓ కూనలమ్మా!

కొత్తచిత్రాలు

సి. ఎస్. రావు అల్లరిపిల్లలు

మనకున్న రెవ్యూ దర్శకులలో సి. ఎస్. రావు ఒకడు. కాని చిత్ర పరిశ్రమలోని పరిస్థితుల ప్రభావం, బాక్సాఫీసు మహిమలవల్ల ఆయన మరుగయ్యాడు. ఒకప్పుడు శతదినోత్సవ దర్శకుడుగా పేరుపొందిన ఆయన్ను సినిమారంగం దాదాపు మరిచిపోయింది. దానికితోడు అమధ్య విడుదల అయిన 'మంచికి మరోపేరు' చూచిన తర్వాత, సి. ఎస్. రావుకు మరొక పదేళ్ళదాకా అవకాశాలు రాకపోతే ఆశ్చర్యపడనవసరం లేదనిపించింది.

ఇన్నాళ్ళకు మళ్ళీ వి. సుబ్బారావు నిర్మించే 'అల్లరిపిల్లలు' చిత్రానికి సి. ఎస్. రావు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇది కూడా హాస్యరసం తాలికాలో చేరిన చిత్రమట.

ఈ చిత్రంలో రామకృష్ణ, జయచిత్ర, చంద్రమోహన్, నాగభూషణం, సావిత్రి, పి. ఆర్. వరలక్ష్మి నటిస్తున్నారు. సంగీతం సత్యం, మాటలు అప్పలాచార్య, పాటలు కొసరాజు, రాజశ్రీ సమకూరుస్తున్నారు.

బాలయ్య 'ప్రేమ-పగ'

రూపం, నటనాచాతుర్యం ఉన్నా రాణించలేకపోయిన నటుడు బాలయ్య. కట్టి అడగడం సర్వసాధారణంగా జరుగుతుంది కాని, ఇట్టా సాధారణ వర్తకులు కమ వృత్తి మీద సినిమా తీయమని కోరడం అపూర్వం. దీని అర్థం- వాళ్ళు లాభాల నార్జించే దృష్టికోణాక్ష, తమ సమస్యను ప్రజలకిబిందానే లక్ష్యంతో చిత్ర నిర్మాణానికి దిగారన్నమాట. ఇది అరుదు. పైగా ఇంతదాకా ఏ దర్శకుడికీ జరగని

శ్రీ ఎం. విద్యాసాగర్
పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్

గౌరవం ఇది- సమకాలీన సమస్యల్లో సహకారోద్యమాన్ని ఇతివృత్తంగా తీసుకొన్న మొట్టమొదటి చిత్రం 'మంథన్' కావచ్చు.

గుజరాత్‌లో ఒక ఊరు. ఆ ఊళ్ళో చాలామంది నిత్యం పాలు అమ్ముకొని జీవిస్తే పేదసాదలు. మిశ్రా(అమరీష్‌పూరి) అనే గుత్తవ్యాపారి వాళ్ళవద్ద చౌకగాకొని పట్నంలో లాభాలకు అమ్ముకొంటుంటాడు. ఆ ఊరికి కొత్తగావచ్చిన పశువైద్యాధికారిగా [గిరీష్ కర్నాడ్] ఈ దోపిడీని అరికట్టడానికి పూనుకొంటాడు. పాలవర్తకులందర్నీ సమీకరించి, వారికొక సహకార సంఘాన్ని నెలకొల్పాలనుకొంటాడు అతడే ఆ పశువుల డాక్టరుకు రెండు ప్రతిబంధకాలేర్పడ్తాయి. ఒకటి- మిశ్రా; రెండు- అనాదిగా సమాజంచేత అణగద్రొక్కబడడం వల్ల సంఘజీవనాన్ని ద్వేషించే హరిజనయువకుడు [నసిరుద్దీన్‌షా]. డాక్టరు మొదట జాగ్రత్తగా వ్యవహరిస్తాడు. మిశ్రాకు రాజకీయ ప్రత్యర్థి అయిన సర్వంద్ సహాయంతో సహకారసంఘం

-కొరవ 9వ పేజీలో

నటనలో వెనుకబడిన బాలయ్య నిర్మాతగా నిలదొక్కుకున్నాడు. 'అన్నదమ్ములకథ', 'నేరమా-శిక్ష', 'ఇన్నిజన్మల బంధం' ఒకమోస్తరుగానే ప్రజాదరణ పొందాయి. ప్రసిద్ధ హిందీనిర్మాత కారాచంద్ బరక్యాజ 'నేరము-శిక్ష'నుహిందీలో నిర్మిస్తున్నాడు.

ఇప్పుడు బాలయ్య నిర్మిస్తున్న 'ప్రేమ-పగ'కు వి. వి. ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నాడు. మామూలుగా బాలయ్య చిత్రాల్లో హీరోగా ఉండే కృష్ణ ఐతులా ఈ సారి ముఖ్యమైనవాడు 'ప్రేమ-పగ'లో హీరో. బాలయ్యతోబాటు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, సావిత్రి, లత, రూపనటిస్తున్నారు. సంగీతదర్శకుడు కె. రాజేశ్వరరావు, అప్పలాచార్య మాటల రచయిత.

చెప్పింది చేస్తా!

లోగడ 'మహాత్ముడు' చిత్రంచిత్రం చేతులుకాల్చుకొన్న ఎం. ఎస్. గోపీనాథ్, నరోత్తమ ఆర్ట్స్ ఆధ్వర్యంలో వి. కృష్ణమూర్తి నిర్మించే 'చెప్పింది చేస్తా' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. సినిమాస్కోపు-ఈస్ట్‌మన్ కలర్‌లో భారీఎత్తున నిర్మించే ఈ చిత్రంలో కృష్ణ, జయచిత్రలతోబాటు నరసింహారాజు, ఈశ్వరరావు, ప్రభాకరరెడ్డి, కవిత, మమత, గిరిజ నటిస్తున్నారు.

-కొరవ 9వ పేజీలో

విద్యుత్ విప్లవం

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో పరవళ్ళుతొక్కుతూ ముందుకు సాగుతున్నది. ఈ పరిశ్రమలకు ప్రధానకారణం మనరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి గణనీయంగా పెరగడమే. విద్యుత్ ఉత్పాదన పెరుగుదల ఫలితంగా నేడు మనరాష్ట్రంలో అధునాతన ప్రగతిశీల ఆర్థిక సామాజిక వ్యవస్థ చక్కని రూపురేఖలు దిద్దుకొంటున్నది.

1978-79 వార్షిక ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి 180 కోట్ల రూపాయలు కేటాయించారు. దిగువ సీలేరు మూడవ యూనిట్ 1977 నవంబరులో ఉత్పత్తి ప్రారంభించింది. కొత్తగూడెం నాలుగవదశకింద 110 మెగావాట్లు శక్తిగల మొదటి యూనిట్ 1977 మార్చిలోనూ, రెండవ యూనిట్ 1978 జనవరిలోనూ పని చేయడం మొదలుపెడతాయి. 1978-79 సంవత్సరంలో విజయవాడ థర్మల్ స్టేషన్ మొదటి యూనిట్ పని ఆరంభం అవుతుందని ఆశిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తిలో నూతన శిఖరాలను చేరుకొంటున్నది.

డైరెక్టరు,
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

—5/78-79.

నెల్లూరు పట్టణములో 'టిప్‌టాప్' 2-వ బ్రాంచి ప్రారంభం!



ఆకర్షణీయమైన రంగులలో
నాజూకైన పనితనముతో
ఖరీదుల్లపాది అవసరమగు
ఫ్యాన్సీ వస్తువులకు పెట్టింది పేరు

టిప్‌టాప్

మావద్ద సూట్‌కేసులు, బ్రీఫ్‌కేసులు, వీక్‌ఎండ్ బ్యాగ్స్, స్త్రీల హ్యాండ్‌బ్యాగ్స్, వానిటీ కేసస్, వాలెట్స్ ఎ ఐ పి. సూట్‌కేసులు

మరియు

ఫైల్స్ ఫోల్డర్స్, లెటర్‌ప్యాడ్ కవర్స్, బెల్టులు మొదలగునవి.

క్రొత్తసంవత్సరం డైరీలు

పెండ్లిండ్లకు, శుభకార్యాలకు కావలసిన బహుమతి వస్తువులు అకర్షణీయమైన డిజైన్లలో లభించును

14.8.78 తేదిన ప్రారంభించబడిన
మా 2-వ బ్రాంచి

టిప్‌టాప్

నెం. 20 జలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్: 2032

మా షో రూమ్

టిప్‌టాప్ నెల్లూరు షో రూమ్

55 చిన్నబజారు – నెల్లూరు
ఫోన్: 1139

With the best compliments of

TIPTOP PLASTIC INDUSTRIES (P) LTD.,
28, Kasichetty Street,
MADRAS–1 Phone: 34607 & 39217
MADRAS — BANGALORE — CALICUT

Tip Top Agencies & Exports
110 S. V. P. Road
Bombay 400009
Phone: 343933

Tip Top Bonanza
35, Mount Road,
Madras-600002
Phone: 85276

Tip Top Esplanade Show Room
Y. M. C. A. Building
Madras-1
Phone: 21613

Tip Top Empire
45, Town Hall Road
Madurai-625001
Phone: 24796

Tip Top Prestige
11, Ist Agraharam,
Salem-636003
Phone: 5132

Tip Top Trichy Show Room
35 Singarathope
Trichy-8
Phone: 27854

Tip Top Southern Bonanza
22/295 Oppanakara Street,
Coimbatore-641001
Phone: 30481.

Tip Top Fancy Centre
College Road,
Nagercoil-1
Phone: 2299
Resi: 2288

Tip Top Expo
Main Road,
DINDIGUL

Tip Top Monarch
Purusawalkam,
Madras-7.

శివారెడ్డి పద్యాలు

అగస్టు 15

ఇది శుభోదయమ్ము యీ ప్రకాశోద్యమ్మిది
ఇది మహోదయమ్ము యిండియాకు
అఖిల శివకోటిజగద్ధుభిషేష్మ
అదొక సుప్రభాతం మధుర గీతం!

స్వాతంత్ర్యము దేశానికి
నేతాజి సుభాసుబోసు నెహర్రూ గాంధీ
తాతలుపెట్టిన భిక్షరి
యీ తరమును నీకునాకు యింకెందరికో!

ఎన్నో తరతరములుగా
వున్న దరిద్రాన్ని పారదోలినావు నీ
కన్నను ఆత్మీయులెవ్వరు?
కన్నతండ్రి! దేవదూత! గాంధీతాతా!

ఉడుమువట్టుబట్టి షట్టూతలరాపావు
తెల్లదొరల మల్లెమూటగట్టి
సాగినంపినావు సత్యాగ్రహముపేర,
బాపు! నీకు ఎంతొకాని యింత్య!

బోసినోట అణిముత్యాల జడివాన,
అదొక వేదమోష కదుపులోన
పిలకలోన క్రొత్తమలువు సింగారమ్ము
మావురేవు నీదెమాట బాపు!

క్రొత్తరావురమ్ము కొట్టాట పోట్లాట
ఎగువదిగువగూడ ఎల్లప్రొద్దు
రచ్చరగడ రామరాజ్యమేమైపోద్దొ
సెప్పలేము మువ్వాతవ్వదేమొ!

పాలుమాలకండి పట్టండి కుస్తీలు
పట్టుకొండిజట్టు పైనకేర,
దీనదొరలపాలు చెయకండి రాజ్యాన్ని
పట్టెక్కి యింత్య ప్రభువులార!

స్మారకసభ

అద్దెక్కడి స్మారకసభ!
అద్దెక్కడి జనము చూచి హతలైరాయినా,
కొద్ది నమూనా కాంపిలు
యిద్ది కాంగ్రెస్ఫుసేవ కెగ్గాంపుంచో!

నీకు యావదాంధ్రనివాళిఅర్పించె,
మోకరించె శిరము ముఖ్యమంత్రి,
అమరజీవివు అడున్నా యేదున్న
బాల్రెడ్డి! మందిరమునీది!

పద్మనాభరెడ్డి! పరితాపపడబోకు,
మానుడుఖమింక మంత్రివర్య,
అస్థిరమ్ము దేహముపోతె బత్తెమ్ము
పుడదనీదు యముడు దుండగీడు!

ఎందుకుబుట్టిస్తాదో,
ఎంత గ్గానంపుతాడో, యెవ్వడెవ్వరికి యీ
డుండి రహస్యము, అర్థము
గాంధియిదె పెద్దదింత గమ్మతంతా!

చెన్నారెడ్డి! మహాశయ!
చిన్నా నీనోట గొప్పవిషయాలెన్నో,
దున్నవ్వ, నీకు సమానము
వున్నారా తెలుగునాట హుందామాటా!

★

సంస్మరణ నిధి

(4వ పేజీ తరువాయి)

వాగ్దానం చేసినవారు, అవకాశిన అవసరం లేకుండా మొత్తాలు చెల్లిస్తు డడం విశేషం. ఇది కూడా బాలకృష్ణారెడ్డిగారి అదృష్టమేమోననిపిస్తుంది.

కె. వి. ఆర్. (నెల్లూరు) రు 5116– గునుపాటి రామచంద్రారెడ్డి, పి. ఓబుల రెడ్డి [సిపో], దొడ్ల శేషారెడ్డి, కె. ఎల్. ఎన్. ప్రసాద్ ఎం. పి., పెళ్లేటి గోపాల కృష్ణారెడ్డి, కె. సి. రెడ్డిద్వారా, కె. పట్టాభి రామరెడ్డి [విశాఖపట్టణం] ద్వారా తలా 10 వేలు–

గునుపాటి హరిశ్చంద్రారెడ్డి, బండి కొండారెడ్డి, బండి రామస్వామిరెడ్డి, వంగల్లు రంగారెడ్డి అండ్ కంపెనీ, కలికి యానాది రెడ్డి ఎం. ఎల్. ఎ. తలా 5 వేలు–

వదలవాడ వెంకటేశ్వర్లు [చెన్నూరు], డాక్టర్ సుందరరామరెడ్డి ఎం. ఎల్. ఎ, ఎన్. సుబ్బారెడ్డి [గూడూరు], తలా 2500–

ఎ. దశరథరామరెడ్డి, ఈపూరు కుమారస్వామిరెడ్డి, సి.పి. సుబ్బరాయుడు, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి ఎం.ఎల్.ఎ. తలా 2000–

షేక్ గౌస్‌మొహిద్దీన్ ఎం. పి, పి. వి. రమణారెడ్డి [నెల్లూరు], మల్లు బలరామ రెడ్డి [తిప్పవరప్పాడు], సి. సి. కృష్ణారెడ్డి, సి. పి. ఆర్. గోపాలరెడ్డి [చిల్లమత్తూరు], వేమారెడ్డి రామరాఘవరెడ్డి [చిన్నచెరుకూరు], సి. వి. శేషారెడ్డి ఎం. ఎల్. ఎ., కె వి. సుబ్బారెడ్డి ఎం.ఎల్.ఎ., ఎం. లక్ష్మీనరసారెడ్డి [కోట], ఎల్. వి. కృష్ణారెడ్డి, పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, వి. మునుస్వామిశెట్టి [మద్రాసు], కె. రామచంద్రారెడ్డి [మేనకూరు], టి. వి. రమణయ్య [నెల్లూరు], వాకాటి కన్నయ్య శెట్టి కంపెనీ [నెల్లూరు] తలా 1116–

రామిరెడ్డి దశరథరామరెడ్డి వి. గురవరాజు [కాంధ్ర] కె కృష్ణారెడ్డి [గూడూరు] సి. పిచ్చిరెడ్డి [బాల-నెల్లూరు] విజయవోలు రమణారెడ్డి [నెల్లూరు], ఎన్ వెంకటరత్నంనాయుడు ఎం. ఎల్. ఎ తలా 1000–

వి. వి. కృష్ణయ్యనాయుడు [గంగవరపల్లె], పెట్లూరు రఘునరెడ్డి [వెంకటగిరి] బి. సుందరరామరెడ్డి [విడవలూరు] తలా 616; బి. అమృతరావు ఎం. ఎల్. ఎ., నీలం దామోదర్ [పార్లమెంటరీ సెక్రెటరీ], తంగారెడ్డి ఎం.ఎల్.ఎ. [నగరి], తుమ్మల వెంకటరామరెడ్డి, అల్లా బక్ష్ [కోట], వి. సుందరరామరెడ్డి [కొండగుంట], కె. పెంచలురెడ్డి [తిప్పవరప్పాడు], కే. వెంకటనరసయ్య [వాకాడు పాత విద్యార్థి], వై. సుధాకరరెడ్డి [వాకాడు] తలా 500.

ఇది 13 తేది జరిగిన వాగ్దానాలు, తర్వాతవి మరువారం.

★

జిల్లాలో వరిసాగు

(4 వ పేజీతరువాయి)

పొలంలో పురుగు ఆశించిన తర్వాత 8 నెలలు మాత్రమే మందులను వాడాలి. కనీసం 5 శాతం పురుగు బెడద కలిగినపుడు మందులను వాడడం మంచిది. రైతుస్వయంగా పొలాన్ని తనిఖీ చేస్తేగాని విషయం తెలియదు. ఒక నియమావళి ప్రకారం మందులుకొట్టే అవసరంలేదు.

సస్యరక్షణకు సాంకేతిక విజ్ఞానం అవసరం. మందులమీద ఇచ్చినటువంటి సూచనలను పాటిస్తూ దగ్గరలోనుండు వ్యవసాయ నిపుణులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలి.

★

క్రొత్తచిత్రాలు

(7 వ పేజీతరువాయి)

ఈ చిత్రంలో బ్రహ్మాండమైన సెట్టింగులు, ఆశ్చర్యాన్ని కల్గించే సన్నివేశాలు వగైరాలు ఉన్నాయట. ఫోటోగ్రఫీ ఎస్. ఎస్. లాల్, సంగీతం సత్యం సమకూరుస్తారు; మాటలు-పాటలు రాజశ్రీ వ్రాస్తున్నారు.

వి. ఎస్. సుబ్బారావుచిత్రం

'మనవుల్లో దేవుడు' 'ఆరాధన' 'మేలుకొలుపు' చిత్రాలను అందించిన భాస్కరచిత్రవారి తర్వాత చిత్రం డిసెంబర్లో విడుదల అవుతుంది. సాధారణంగా వీరి చిత్రాల్లో హీరో ఎన్. టి. ఆర్. ఇందులోనూ ఆయనే. నిర్మాత పుండరీకాక్షయ్య మే నెలలో హంపీ పరిసర ప్రాంతాల్లో 6 పాటలను, మాటల రచనను పూర్తిచేసుకొని వచ్చారు. ఎన్. టి. రామారావుతోబాటు వాణిశ్రీ, గుమ్మడి ముఖ్యపాత్రలను పోషిస్తారు. పాటల రచయిత డాక్టరు సి. నారాయణరెడ్డి.

వి. ఎ. సుబ్బారావు దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మాస్టర్ వేణు సంగీతాన్ని సమకూర్చుతాడు. మరుగున పడ్డ వీరిద్దరూ ఈ చిత్రంద్వారా మళ్ళీ వెలుగులోకి రాగలిగితే మంచిది.

మహేష్ ముగ్గురాళ్ళు

'ఆంధ్రపత్రిక'లో మహేష్ గారు వారంవారంరాసే రాశిఫలాలమాట అటుంచితేనే, ఆయన అభిరుచిన్నితమైన హాస్యం రంగరించిరాసే కథలుమాత్రం చాలా బాగుంటాయి. కొంత సిద్ధాంతి, తర్వాత కథకుడు అయి, అటు తర్వాత నిర్మాత అయ్యాడాయన. మూడుచిత్రాలు తీశాడు. ఏదీ ప్రభావరణ పొందలేదనే చెప్పాలి. ఇప్పుడు మరొకచిత్రం 'ముగ్గురు మూర్ఖురాళ్ళు' తీస్తున్నారు.

లోగడ 'ముగ్గురుమూర్ఖులు' తీశాడు. ఈసారి మూర్ఖురాళ్ళను తీసుకొన్నాడు. మొత్తంమీద 'మూర్ఖ' చిత్రాలు నిర్మించడంలో మహేష్ సిద్ధహస్తుడనిపించుకొంటున్నాడు. ముగ్గురుమూర్ఖురాళ్ళుగా రమాప్రభ, జయమాలిని, విజయలలిత నటిస్తున్నారు ఇంకా సూర్యకాంతం, సత్యనారాయణ, నాగేష్, రాజబాబు, చిక్కాలనేని తదితరులున్నారు. హాస్యం, సెక్సు సమపాళ్ళలో మేళవించి తీస్తున్న చిత్రం గనుక బాగానే ఆకర్షించవచ్చు. ఈ ముగ్గురమూర్ఖురాళ్ళకు మహేష్ రచయిత మాత్రమేకాదు, దర్శకుడు కూడా. సంగీతం సత్యం.

మహేష్ జాతకం ఈ చిత్రంతో ఫలిస్తుందని ఆశిద్దాం.

★

సమీక్ష

(7 వ పేజీతరువాయి)

సహజత్వం ఈ చిత్రం ఊపిరి; దాంతోనే ఈ చిత్రానికి అనూహ్యమైన శక్తి వచ్చింది. ఇందులో ప్రతిపాత్ర సమాజానికి ప్రతినిధి. డాక్టరు (గిరీశ్ కర్నాడ్) పాత్ర ధర్మానికి, నిజాయితీ, సామాజిక బాధ్యతకు ప్రతిరూపమైతే, మిశ్రా, సర్పంచ్ సంఘ నిరోధకశక్తి ప్రతినిధులు. సమాజంచేత తిరస్కరింపబడి, నిండొక్కుకోడానికి ప్రయత్నించే పీడిత వర్గానికి ప్రతినిధి హరిజన యువకుడు.

కర్నాడ్, అమ్రేశ్‌పూరి, నసిరుద్దీన్‌షా, అనంతనాగ్ [గిరీష్ అసిస్టెంటు] తదితరులు నటనావైశారద్యం మరొకసారి ప్రదర్శించారు నేపథ్యంలో గుజరాత్ జానపదగేయంతో చిత్రం ప్రారంభమవుతుంది; చివర్న అదేగేయంతో చిత్రం ముగుస్తుంది.

పల్లెసీమకథను బృందావన్ గార్డెన్స్‌లో చూచే ప్రేక్షకులకు ఇటువంటి సహజ చిత్రాలు గొప్ప రిలీఫ్.

★

పంచాంగం

అసితపక్షం

అగష్టు 19 తేది మొదలు సెప్టెంబరు 2 తేది వరకు అసితపక్షం.

శ్రావణ కృష్ణపక్షం

ఇందు వర్షయోగం.

ముహూర్తములు

అగష్టు 19, 23 తేదులు మువహూర్తములు

మఘుకార్తె

అగష్టు 17 మధ్యాహ్నం గం. 2–30 నిముషాలు మొదలు 30 తేది తెల్లవారు ఝాము న గం. 4–56 నిమిషాలవరకు మఘుకార్తె.

అగస్టుతిథులు

19 శని	కృష్ణపాడ్యమి	మ. 1–45	గం. వ.
20 ఆది	విదియ	మ. 11–49	,,
21 సోమ	తదియ	ఉ. 10–14	,,
22 మంగళ	చవితి	ఉ. 8–47	,,
23 బుధ	పంచమి	ఉ. 8–00	,,
24 గురు	షష్టి	ఉ. 7–37	,,
25 శుక్ర	సప్తమి	ఉ. 7–40	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

★

FOR SALE

1) 100 K· V· transformer (Make crompton parkinson)

FOR LEASE

2) Cone Mill

Advt Box No. 270
ZAMIN RYOT
NELLORE-524001.



తాళముల గుత్తి దొరికినది

14-8-78 తేది సోమవారం మధ్యాహ్నము 12 గంటలకు ట్రంకురోడ్డులో టౌనుహాలు ఎదుట 14 తాళముల గుత్తి దొరికినది. పోగొట్టుకొనినవారు గుర్తులు చెప్పి తీసుకపోవచ్చును.

కోట వెంకటకృష్ణయ్య
ఏజంటు లైపుఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పార్టనర్, శ్రీ సారధి ఫైనాన్సు కార్పొరేషన్, 10/97 ఆంజనేయస్వామి వారివీధి, సంతపేట, నెల్లూరు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ రేపల్లె డి. ము. కోర్టులో
Tenali Sub Court file
O. S. 3/58 E. P. 505/70
శ్రీ బావాజి మఠం పేటెడు —డిహో.
Represented by its Eexcutive Officer.
గుత్తా కోటయ్య —1వ జె. డి. లు
డి. హో. వాది తరఫున దాఖలుచేసిన షెడ్యూలు

గుంటూరు డి. రేపల్లె సబ్ డి. గంగడిపాలెం గ్రామములోని 1వ జె డి లు కాలాకు యీ రిక్రి బాకి క్రింద వేలం కావలసిన స్థిరాస్తి వివరం:

డి. నెం. 990 యి. 5-02 టు పూరా శేరిమెరక్ మాగాణిభూమి హె20815-22లు

N. B:- E. C. దాఖలా కనంబే 2వ అన్యాక్రాంతం 12-12-64 రు 1000-లకు అ. తనఖా బాకికి లోబడి వేలం వేయవలెను.

1వ అన్యాక్రాంతం హామీ తీసిపోయినది- upset price was fixed as Rs 2,000/- subject to the martagage dated 12-12-64

వేలం వాయిదా 25-9-'78

-లింగం బసవపున్నయ్య
డి హో. తరపు అడ్వకేటు

ఒంగోలు ప్రి. డి. ము. కోర్టులో
S. C. 615/65 E. P. 260/77
మోతర్ల నరసింహం —డి.హో. వాది
షేక్ జల్లిసాహెబు —జె. డి. ప్రతివాది

ప్రకాశంజిల్లా డి రి. యిలాకా అమ్మనబోలు స.రి.లో చేరిన నాగుల్పులపాడు గ్రామంలోని ప్రతివాది [జె డి.] కాలాకు జప్తీఅయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం:

2వ వార్డులోని డోరు నెం. 139 గల అసెస్‌మెంటు నెం 60 రు రు. 28-62 లు పన్నుగలిగిన పెంకుటిల్లు, స్థలముకు హద్దులు:- తూ. వెంకంశెట్టి యల్లమంద కొటయ్య 95 లింకులు, ద. పంచాయతీ రోడ్డు 58 లింకులు, ప. బజారు 97 లింకులు, ఉ. బజారు 95 లింకులు ఉ. షేక్ మస్తాను ఆక్రమణ స్థలం. 47 లింకులు ఈలోని స్థలం షుమారు 32 గదులున్న ఇందులోనున్న పెంకుటిల్లు 4 గదులున్న దానికి అమర్చియున్న ద్వారబంధములు 4, కిటికీలు 4, యింటి పైకప్పుసామానులున్న దిక్రిహోల్డర్ కిమ్మత్తు రు 1000 లు
అమీనాకిమ్మత్తు రు 3000 లు
వేలంవాయిదా తేది 11-9-78

—ఆర్. రామచంద్రరావు
డి. హో. అడ్వకేటు.

విశ్వోదయ, కావలి

ఇండ్లస్థలము అమ్మబడును

కావలి పట్టణం బిట్ II లో పట్టా నం. 3050, సర్వే నం. 1039బి, 1040బి లలో విశ్వోదయసంస్థకు చెందిన ఈక్రింది షెడ్యూలులో కనబరచిన 4 ఎకరముల 50 సెంట్లభూమి ఇండ్లస్థలములుగా మార్చబడి టౌన్ ప్లానింగ్ వారిచే అంగీకరించబడినది. 30 అంకణములనుండి 60 అంకణములవరకు వివిధరకములైన ప్లాట్లు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. కొనదలచిన వారు ఈక్రింది సంతకందారు మూలంగా వివరములు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు:- కావలితాలూకా కావలిగ్రామం బిట్ II లో పట్టా నెం. 3050 సర్వే నెం. 1039బి, 1040బి లలోగల యీ 4-50 సెంట్ల భూమికి హద్దులు:- తూర్పు: శ్రీ శే. సామి శేషాచలంశెట్టిగారి భూమి. దక్షిణం: కొంతవరకు గవర్నమెంటు గని, కొంతవరకు జవహర్‌భారతి కాలేజీకి సంబంధించిన భూమి. పడమర: జవహర్‌భారతి కాలేజీరోడ్డు. ఉత్తరం: పెద్దపవని రోడ్డు.

డి. కోదండరామరెడ్డి,
ఆఫీసర్, విశ్వోదయ, కావలి.

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడగుచున్న

"మిట్సుబిషి"

పవర్ టిల్లర్



'అతి' జతల ఎద్దుల పనినిచేయును– 'ఒక్క' జత ఎద్దుల పోషణతోనే.
డీసెల్ అయిల్ ఖర్చు తక్కువ. రిపేరు ఖర్చూ తక్కువే.
25 విశ్వరములలోపు రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడును.
ట్రాక్టరుతో 6 సాళ్ళు దీనికి మడికతో సమానం.
ట్రాక్టరువలె నునుగులు పేయనవసరంలేదు.

బహుముఖ ప్రయోజనాకారి 'మిట్సు బిషి'
★ ఎద్దుక్కి ★ రొంపిదుక్కి ★ కుప్పనూర్పుడు ★ 1½ టన్ను బరువు లాగుట ★ పైరులపై మందు చల్లుట ★ నీళ్ల పంపు చేయుట ★ పంటలమధ్య కలుపు తీయుట. ఇంకెన్నో!

Mfd. by: V. S. T. Tillers Tractors Ltd.
Bangalore-48
in technical collaboration with
MITSUBISHI
Heavy Industries. JAPAN

మా డీలర్లు:

ఇండస్ట్రియల్ ఇంజినీర్స్

ఆర్. ఆర్. స్ట్రీట్ — నెల్లూరు.

ఫ్రీడెమో స్ప్రేషకొరకు సంప్రతించండి

బ్యాంకు అప్పులు ఇప్పించుటకు సహకరించెదము.

ఉత్తరక్రియలు ...



మా తండ్రి

రేబాల కోదండరామరెడ్డిగారు

నార్తుమోపూరు

11-8-78 తేది రాత్రి 9-30 గంటలకు నెల్లూరులో స్వర్గస్తులైనారు. వారి

ఉత్తరక్రియలు

22-8-78 తేది మంగళవారము–నిఱపు

23-8-78 తేది బుధవార౦–ఎత్తురేవు

నెల్లూరు పొగతోటలో 16/492ఎ మా వసతిగృహమందు జరుగును. కాన తెలియజేయడమైనది.

కుమారులు

రేబాల రంగారెడ్డి, కిషోర్‌కుమార్ రెడ్డి, సుబ్బరామరెడ్డి

నార్తుమోపూరు

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore- (A. P.)